


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 17 ఆగష్టు 2024 12 పేజీలు


# విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు

## - రోగులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రులు
## - ఆందోళనలో ప్రజలు



**సూర్య, హుజురాబాద్.**

వాతావరణ మార్పుల మూలంగా, వరుసగా వర్షాలు పడుతుండడంతో గ్రామాల్లో పట్టణాల్లో పరిశుభ్రత లోపించి సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. గ్రామాల్లో పట్టణాల్లో సీజనల్ వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు సోకుతుండడంతో ప్రజలు ఆస్పత్రుల బాట పడుతున్నారు. ప్రభుత్వం ఒకవైపు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పేరుతో కార్యక్రమాలు చేపడుతున్న వ్యాధులు ప్రబలడం మాత్రం ఆగడం లేదు. హుజురాబాద్ ప్రాంతంలో సీజనల్ వ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీజనల్ వ్యాధులు సోకి ప్రజలు ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రజల అవసరాన్ని, అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు డెంగ్యూ జ్వరం పేరిట భయపెడుతూ టెస్టుల పేరిట డబ్బులు గుంజుతున్నారు. ప్రతి ఇంట్లో టైఫాయిడ్, మలేరియా, చికెన్ గున్యా లాంటి ఏదో ఒక వ్యాధి సోకి బాధపడుతున్న వ్యక్తులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు.

(మిగతా 2లో)

# గృహజ్యోతి అందక ప్రజల అవస్థలు

- మండల ప్రజా పరిషత్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు
- అర్హులకు అందని పథకం
- ఆన్‌లైన్ నమోదులో దొర్లిన తప్పులు
- కంప్యూటర్ ఆపరేటర్ల నిర్లక్ష్యం
- లాగిన్ ఆప్షన్ లేక అవస్థలు
- అర్హత ఉండి జీరో బిల్లు రాక వినియోగదారులఆందోళన
- కార్యాలయాల్లో దురుసుగా ప్రవర్తిస్తున్న అధికారులు

2లో సూర్య గంభీరావుపేట






# కుల సంఘ భవనాలు సమావేశాలకు, సమస్యల పరిష్కారంకు వేదికలు

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## ఎస్డీఎఫ్ నిధులతో కుల సంఘ భవనాలకు భూమిపూజ

**సూర్య వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిధిలో 14,19 వ వార్డు పరిధిలో ఎస్డీఎఫ్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పలు కుల సంఘ భవనాల నిర్మాణ భూమి పూజ కార్యక్రమనికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని, భూమి పూజ నిర్వహించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూవేములవాడ పట్టణంలో 34 కుల సంఘ భవనాలకు నిర్మాణనికి ఎస్డిఎఫ్ నిధు లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.ఇటీవల కొన్ని భవనాలకు టెండర్ పూర్తి చేసుకొని నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్నాయని తెలిపారు. సామాజిక భవనాలు ఆయా కులాల వారిగా సమీక్ష సమావేశాల నిర్వహణకు, సమస్యల పరిష్కారానికి వేదికలుగా ఉపయోగ పడతాయన్నారు.కులం అంటే ఒక బలం బలగం అని అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో ఏమయినా సమస్యలు ఉంటె వాటిని పరిష్కరించడానికి, గ్రామాభివృద్ధి కోసం కులాలు అన్ని ఏకం అవుతాయని అన్నారు.ప్రభుత్వాలు కుల సంఘాలును (మిగతా 2లో)



## శ్రీ మహాశక్తి దేవాలయంలో కన్నుల పండుగగా

# శ్రావణ శుక్రవార వరలక్ష్మి వ్రత వేడుకలు

## మహిళా భక్తులతో కిటకిటలాడిన దేవాలయ ప్రాంగణం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి** (వివరాలు 2లో)









# గృహజ్యోతి అందక ప్రజల అవస్థలు..

**సూర్య గంభీరావుపేట**

జీరో బిల్లులు రాక ప్రజలు మండల పరిషత్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. నాలుగు ఐదు సార్లు దరఖాస్తులు చేసుకున్నా గాని జీరో బిల్లు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జీరో బిల్లు అందరికొకొందరికా అంటూ ప్రశ్నిస్తున్నారు.కాం గ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం అందరికీ అమలు కావడం లేదు. ఈ పథకంలో 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వారికి ఉచిత కరెంట్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. కానీ, ఆచరణలో ఇది పూర్తిగా అమలు కావడం లేదు. రేషన్ కార్డు లేదని, సర్వీస్ నెంబర్ తప్పు ఎంటర్ చేయ డం తదితర కారణాలతో చాలామంది జీరో విద్యుత్ అమలు కావడం లేదు. ఒకనెల జీరో బిల్లు విద్యుత్ అందితే..మళ్లీ నెల అదే మీటరు మీద (200 మీటర్లలోపు ) వాడిన కరెంట్ బిల్లు వస్తున్నదని వినియోగదారులు మొత్తుకుంటున్నారు. నిబంధనల ప్రకారం అర్హులందరికీ జీరోబిల్లు ఇవ్వాలి. కానీ, అలా జరగడం లేదు. ఈ విషయంపై విద్యుత్ అధికారులను ప్రశ్నిస్తే టెక్నికల్ సమస్య అంటూ, లాగిన్ ఆప్షన్ లేదని తప్పించుకుంటున్నారు.

**-ఈ సారైనా మాకు జీరో బిల్లు వస్తుందా..?**

ఈసారైనా మాకు జీరో బిల్లు వస్తుందా అని ఆశగా ప్రతినెలా వినియోగదారులు ఎదురు చూస్తున్నారు. అధికారులు, స్థానికంగా ఎన్‌రోల్ చేసిన సిబ్బంది ఇద్దరి మధ్యన సమన్వయ లోపంతో వినియోగ దారులకు తిప్పలు తప్పడం లేదు. ప్రతినెలా జిరాక్స్ కాపీలు తీసుకొని ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన సెంటర్ల వద్దకు జనం తిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, కంప్యూటర్ ఆపరేటర్ల నిర్లక్ష్యంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. జీరో విద్యుత్ విషయమై అధికారులను ప్రశ్నిస్తే సరైన సమాధానం లేదు. విద్యుత్ అధికారుల లెక్కల ప్రకారం సగం శాతం




మంది అర్హులకు జీరో విద్యుత్ అందడం లేదని తేలింది. గృహజ్యోతి పథకం అమలు కోసం గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది ఇంటింటికీ తిరిగి వినియోగదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కానీ, వీరిలో చాలామందికి పథకం వర్తించడం లేదు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నాలుగైదు సార్లు దరఖాస్తులు ఇచ్చినా గాని జీరో కరెంటు బిల్లు రావడంలేదని బాధితులు వాపోతున్నారు. ప్రభుత్వం తప్పులు దొర్లిన వారికి మళ్లీ నమోదు చేయడానికి లాగిన్ ఆప్షన్ ఇవ్వాలని,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సిబ్బంది సరైన సమాధానం చెప్పడం లేదని దురుసుగా ప్రవర్తిస్తున్నారని కార్యాలయానికి వచ్చే బాధితులు వాపోతున్నారు.

**-ఎడిట్ ఆప్షన్ లేక వర్తించని పథకాలు**

గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకం లబ్దిదారులు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ.500 సిలిండర్ పొందడానికి వీలుగా ప్రజాపాలన కేంద్రాలను ప్రారంభించారు.గంభీరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యలయంలో ప్రజాపాలన కేంద్రానికి దరఖాస్తులుదారులు వచ్చి తమ వివరాలను అందజేస్తున్నారు. ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ నమోదు సరిగా చేపట్టకపోవడంతో అర్హులైన వారు ఈ పథకాలకు దూరమవుతున్నారు. దరఖాస్తుల్లో తమకు వర్తించే పథకాలను సిబ్బంది సరిగా నమోదు చేయలేదు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చిన వారి వివరాలను చూస్తే ఆన్‌లైన్‌లో నాట్ అప్లయిడ్ అని చూపిస్తున్నది. ఇలాంటి వారి విషయంలో తాము ఏమీ చేయలేమని, ఎడిట్ ఆప్షన్ ఇస్తే సవరించే అవకాశాలు ఉన్నాయని సిబ్బంది అంటున్నారు. దీంతో పేదలు చేసేదేమీ లేక వెనుదిరుగుతున్నారు. కూలీ పనులు చేసుకునే తాము రెండు పథకాలకు అర్హులమని అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో తాము వేల రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

**- మూడు నెలల నుండి ఆఫీస్ చుట్టూ తిరిగితున్న**

మాది గంభీరావుపేట మండలం 3 నెలల నుండి మూడుసార్లు ప్రజాపాలన దరఖాస్తు ఇచ్చిన. నాకు జీరో బిల్లు రావడం లేదు. ఇంట్లో ఇద్దరమే ఉంటాం 100 యూనిట్లు మాత్రమే తిరుగుతది. ప్రజాపరిషత్ కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదు. అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. అధికారులు స్పందించి జీరో బిల్లు వచ్చేటట్టు చేయండి.

**- బాల రామచంద్రం గంభీరావుపేట**

**-కంప్యూటర్ ఆపరేటర్ల నిర్లక్ష్యం..**

మాది నర్మాల గ్రామం. నేను ప్రజాపాలనలో గతంలో దరఖాస్తు చేసుకున్న.గ్యాస్ కనెక్షన్ ఒకే అయింది గాని జీరో బిల్లు కాలేదు. జిరాక్స్ కాపీలు చాలాసార్లు ఇచ్చా. మండల కార్యాలయానికి వెళ్తే, డాక్యుమెంట్లు కంప్యూటర్ లో అప్లోడ్ కాలేదు అని చెప్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్ల నిర్లక్ష్యం వలన నాకు జీరో బిల్లులు రావడం లేదు. ప్రభుత్వం లాగిన్ ఆప్షన్ ఇస్తే చాలామందికి లాభం చేకూరుతుంది.

**- బొంగు చిన్న మల్లయ్య , నర్మాల**

# రాబోయే వానాకాలం నాటికి పెద్దపల్లి కునారం ఆర్.ఓ.బి సిద్ధం

## - నెల రోజుల్లో పెండింగ్ భూ సేకరణ సమస్య పరిష్కరించాలి

## - పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ పనులు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రాబోయే వానాకాలం నాటికి పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావుతో కలిసి పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని, శ్రీరాంపూర్



వైపుగా 28 స్లాబ్ లు, 150 మీటర్ల అప్రోచ్, పెద్దపల్లి వైపుగా 18 స్లాబ్ లు, 145 మీటర్ల అప్రోచ్ తో పనులు జరుగుతున్నాయని తెలిపారు.పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బి బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, వచ్చే వానాకాలం నాటికి నాణ్యతతో కూడిన ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, పెద్దపల్లి తహసిల్దార్ , ఈఈ ఆర్ %ఒ%బీ భావ్ సింగ్, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నుస్తులపూర్‌లో కేటీర్ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ హైవే పై కేటీర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్సులు వేసుకోవచ్చు అంటూ మహిళల పట్ల అవమాన కరంగా మాట్లాడిన కేటీఆర్ మనిషికో బస్సు పెట్టండి కుట్లు, అల్లికలు అవసరం అయితే డాన్స్ లు, రికార్డింగ్ డాన్స్ లు కూడా చేసుకుంటరు అంటూ మహిళలను అవమానించే విధంగా మాట్లాడిన కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలను తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరెపల్లి రమణా రెడ్డి ఖండించారు.పేద మహిళలు తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్లడానికి మహిళల లకు వరప్ర దాయిని ఫ్రీ బస్సు. మహిళా శిశు



సంక్షేమ శాఖామంత్రి మనందరి ఆడబిడ్డ సీతక్క మాట్లాడిన మాటల ను కించపరుస్తూ మాట్లాడడం కేటీఆర్ అహంకా రానికి నిదర్శనం అని అన్నారు. పబ్బులో క్లబ్బులలో తిరుగుతూ డ్యాన్స్ లు చేసే దురంహం కారి కేటీఆర్ కు పేదింటి ఆడబిడ్డలను రికార్డింగ్ డాన్స్ లు చేసుకోండి అంటూ కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటని, మహిళలు ఫ్రీ బస్సు ఉపయోగిస్తే అంత కండ్లమంట ఎందుకని, మహిళల పట్ల మీకున్న గౌరవం ఇదేనా అంటూ కేటీఆర్ పై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో తిమ్మాపూర్ మండల శాఖ, గ్రామశాఖలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ సోదరీమణులు యువత తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘ భవనాలు సమావేశాలకు, సమస్యల పరిష్కారంకు వేదికలు

(మొదటి పేజి తరువాయి)



బలోపేతం చేయడానికి ప్రత్యేక కృషి చేస్తున్నాయని, ప్రజా ప్రభుత్వం నిస్సహాయులకు సహాయం అందించడమే లక్ష్యంగా ముందుకు పోతుందన్నారు.ఆరు గ్యారంటీలలో ఇప్పటికే కొన్ని అమలు చేస్తున్నామని, దేశ చరిత్రలో కనివిని ఎరగని రీతిలో రైతులకు రుణమాఫీ చేసామన్నారు.ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, నూతన పెన్షన్ లు మంజూరు, రేషన్ కార్డు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.రాజన్న ఆలయం అభివృద్ధికి మొన్న బడ్జెట్ లో 50 కోట్లు కేటాయించామని, మురుగు నీరు గుడి చెరువు లో కలవకుండ నూతన కాల్వర్టుల నిర్మాణానికి భూమి పూజ చేసుకున్నామన్నారు.వేములవాడ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న షాది ఖానా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని, మైనార్టీ శాఖ ద్వారా వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.రోడ్డు వెడల్పుతో పాటు వేములవాడ పట్టణంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## శ్రీ మహాశక్తి దేవాలయంలో

## కన్నుల పండుగగా శ్రావణ శుక్రవార వరలక్ష్మి వ్రత వేడుకలు

### మహిళా భక్తులతో కిటకిటలాడిన దేవాలయ ప్రాంగణం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని శ్రీ మహా దుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతి అమ్మవార్ల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని శ్రీ వరలక్ష్మి వ్రత వేడుకలు కన్నుల పండుగగా సాగాయి. శ్రీ మహాశక్తి దేవాలయంలోని ముగ్గురు అమ్మవార్లు భక్తుల పాలిట కొంగు బంగారంగా మారిన నేపథ్యంలో ఆలయంలో శ్రీ వరలక్ష్మి వ్రతం వేడుకకు అశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ముఖ్యంగా మహిళా భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. శ్రీ వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి దివ్య మంగళా శాసనాలతో ఆలయ అర్చకులు దేవాలయంలో ప్రాతః కాలం 5 గంటలకు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు అభిషేక పూజలు, సాయంత్రం 7 గంటలకు సామూహిక శ్రీ వరలక్ష్మి వ్రతం, కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. సుహాసినులు అమ్మవార్లకు ఒడి బియ్యం సమర్పించి , వరలక్ష్మి వ్రతం, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు

(మొదటి పేజి తరువాయి)

## - ఆస్పత్రిబాటపడుతున్న రోగులు

వివిధ కారణాల వల్ల గ్రామాలలో పట్టణాల్లో ప్రజలు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధిన పడుతుండడంతో చికిత్స కోసం ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులకు తరలుతున్నారు. పేద మధ్యతరగతి కి చెందిన ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతుండగా ఉన్నత స్థాయి వర్గాల వారు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. హుజురాబాద్ లో ఎంతగా సీజనల్ వ్యాధులు పెరిగాయి అంటే హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరుగుతున్న రక్త పరీక్షలను చూస్తే మనకు అర్థమవుతుంది. గత వారం రోజులుగా ప్రతిరోజు 800 పైగా రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. అందులో జ్వరం వచ్చినవారు వందకు పైగా ఉంటుండగా ప్రతిరోజు 20 కి పైగా డెంగ్యూ అనుమానిత కేసులను కరీంనగర్ ఆసుపత్రికి వైద్యులు పంపిస్తున్నారు. రక్త పరీక్ష కోసం వందల మంది ఆసుపత్రికి వస్తుండడంతో ల్యాబ్ సిబ్బంది తీవ్ర ఒత్తిడికి లోనవు తున్నారు. ఒక్కొక్కరి రిపోర్టు రావాలంటే గంటలకు పైగా వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. ఒక్క హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో రోజుకు వందలాదిమంది వస్తుంటే ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇంకాఎంతోమంది చికిత్సలు చేసుకుంటున్నారో లెక్కలు తెలియాల్సి ఉంది. ప్రైవేటు ఆసుపత్రుల్లో టెస్టులకే వందలాది రూపాయలను రోగులు ఖర్చు చేసుకుంటున్నారు. కొన్ని ఆసుపత్రుల వారు మాత్రం డబ్బు పై ఆశతో అవసరం లేకున్నా అధికంగా టెస్టులు చేయిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. డెంగ్యూ కేసులు హుజురాబాద్ లో నమోదు కాలేదని ప్రభుత్వ వర్గాలు చెప్తుండగా, ప్రైవేటు ఆసుపత్రిలో మాత్రం చాలామంది డెంగ్యూ చికిత్సలు తీసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సీజనల్ వ్యాధులు అధికంగా ఉన్న చోట సిబ్బందిని అధికంగా నియమించడం, ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం చేయాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# విదేశాంగ విధానం అంటే ఏంటో తెలుసుకో.. బండి సంజయ్

## -అవగాహన రాహిత్యంతో అవాకులు, చవాకులు పేల్చకు

## -కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర మంత్రి బండి సంజయ్ అసలు విదేశాంగ విధానం అంటే ఏంటో తెలుసుకొని మాట్లాడాలని, సంచలనాల కోసం అవాకులు, చవాకులు పేల్చడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హెచ్చరించారు.బండి సంజయ్ రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం వెలిచాల రాజేందర్ రావ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. చైనా విధానం, విదేశాంగ విధానం పై నీకు ఏమైనా పరిజ్ఞానం ఉందా? రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. అసలు గాంధీ కుటుంబం గురించి నీకేం తెలుసు అని బండి సంజయ్ కుమార్ ను ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చైనా మద్దతుగా వ్యవహరిస్తున్నారని పేర్కొనడం బండి సంజయ్ అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనం అని మండిపడ్డారు. 1962లో చైనాకు ఇండియాకు యుద్ధం ఎందుకు జరిగిందో తెలుసా..? అప్పటి ప్రధానిగా వ్యవహరించిన జవహర్లాల్ నెహ్రూ చైనాను ఎలా తిప్పి కొట్టారో తెలుసా..? కనీస పరిజ్ఞానం లేకుండా చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడితే జనంలో నవ్వు ల పాలు కావడం ఖాయ మని హితవు పలికారు. దేశం కోసం ఇందిరా గాంధీ తన బాడీగార్డ చేతిలో హత్యకు గురయా ్యరని, అలాగే రాజీవ్ గాంధీ ఎల్ టి టి ఈ మిలి టెంట్ల చేతిలో చనిపోయారని గుర్తు చేశారు. దేశం కోసం తమ ప్రాణాలనే బలిదానం చేసిన గాంధీ కుటుంబం పై అవాకులు, చవాకులు పేల్చడం మానుకోవాలని హెచ్చరించారు.వాస్తవానికి లడ్డక్ లోని కొన్ని ప్రాంతాలను చైనా ఆక్రమించిందని పార్లమెంట్లో రాహుల్ గాంధీ ప్రకటన చేశారని, మీడియా కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించిందని ఆరోపించారు. ఆక్రమణపై చర్చిద్దామని రాహుల్ గాంధీ పట్టుబడితే మోడీ పారిపోయారని విమర్శిం చారు. ఒక్క అంగుళం కూడా ఆక్రమణకు గురి కాలేదని మోదీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. లడ్డక్ లో కొన్ని ప్రాంతాలను చైనా ఆక్రమించిందని తేల్చిన రాహుల్ గాంధీ మరి బాంగ్లాదేశ్ విషయంలో రాహుల్ గాంధీ చైనాకు మద్దతుగా ఎలా వ్యవహరిస్తారని ప్రశ్నించారు. చరిత్ర తెలుసుకోకుండా కనీస పరిజ్ఞానం లేకుం డా సంచలనాల కోసం నోటికి ఏది వస్తే అది మాట్లాడితే ప్రజల్లో బండి సంజయ్ చులకన అవుతారని పేర్కొన్నారు. చైనాకు మద్దతుదారులు ఎవరో మీకు తెలవదా బండి సంజయ్ అని ప్రశ్నించారు. మద్దతుగా ఎవరు వ్యవహరిస్తున్నారో నీకు అర్థం కాలేదా అని పేర్కొన్నారు.బంగ్లాదేశ్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలిపిన రాహుల్ గాంధీ జాతీయతను అసలు శంకించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అసలు ఏ విషయంలో కనీస అవగాహన లేకుండానే మాట్లాడడం అలవాటుగా మారి oదని, ఇది మార్చుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బండి సంజయ్ కి సూచించారు. కనీస పరిజ్ఞానం లేకుండా నాలుకకు ఏది వస్తే అది మాటా ్లడడం తగదని, ప్రజలు కూడా నాలెడ్జ్ లేదని గమనిస్తున్నారనివెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.



## యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి డ్రగ్స్ను నిర్మూలిద్దాం

### - వన్ టౌన్ సిఐ సరి లాల్ పిలుపు

**సూర్య కరీంనగర్ టౌన్**



దేశ భవిష్యత్తు అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందని, దేశంలో వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేత స్సు నైపుణ్యం అవసరమని దేశం ఔన్న త్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతమని అలాంటి యువతను మత్తులో ముంచే డ్రగ్స్ గంజాయిని నిర్మూలించడానికి ప్రజాస్వామిక వాదులు మేధావులు యువత ముందుకు రావాలని వన్ టౌన్ సిఐ సరిలాల్ అన్నారు.స్థానిక డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గంజాయి డ్రగ్స్ నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం అనే నినాదంతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తెలంగాణ చౌక్ వద్ద వన్టౌన్ సిఐ సరి లాల్ ప్రారంభించారు. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేష్ పటేల్ తిరుపతి మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి మారుమూల గ్రామా లకు పట్టణాలకు వ్యాప్తి చెందడం అత్యంత ఆందోళన కలిగించే విషయమని వారు ఆందోళ వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి దందా విస్తరి స్తున్నదని ఆడపిల్లల నుండి వరుసటి స్టూడెంట్స్ దాకా రోజు కూలి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు ముఖ్యంగా సినీ ప్రముఖులు వ్యాపారవేత్తలు ఈ మత్తు మహానుభారికి బానిసలు అవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి దొరకడం లేదని గంజాయికి డ్రగ్స్ కి బానిసలై మత్తు నుంచి బయటపడలేక ప్రాణాలు తీసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యతరగ ప్రజానికమే లక్ష్యంగా పోలీసుల కన్నుగప్పి అంతర పంటగా గంజాయిని సాగు చేయడం దాన్ని యువతరానికి అలవాటు చేసి ఆ తర్వాత మత్తు పదార్థాలకు బానిసలను చేస్తున్నారని వారు అన్నారు. హైదరాబాద్ శివారులో రసాయనాల తయారీ ముసుగులో మాదకద్రవ్యాల తయారీ గుట్టగా సాగుతుందని వారు తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పోర్టులను ఎయిర్పోర్టులను ప్రైవేట్ పరం చేసిన తర్వాత తమ ఇష్టారాజ్యంగా అక్రమ రవాణా చేస్తున్నారని వారు అన్నారు. అదానికి చెందిన ముద్ర పోర్టులో 3 వేల కోట్ల డ్రగ్స్ పట్టుబడింది కేవలం సంఘటనలు జరిగినప్పుడే ప్రభుత్వాలు అధికార యంత్రాంగం హడావుడి చేస్తున్నారు తప్ప నిరంతరం నిఘా కొరబడిందని వారు అన్నారు. సమాజంలో యువతను కాపాడే బాధ్యత ప్రజాస్వామిక వాదులు మేధావులు అందరూ ఐక్యమై గంజాయి డ్రగ్స్ ను అరికట్టాలి సమాజాన్ని కాపాడుదాం అనే నినాదంతో ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. తమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రాలలో జిల్లాలలో డ్రగ్స్ గంజాయి అరికట్టాలని రానున్న రోజుల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజునాయక్ రవీందర్ గంగాధర్ సురేష్ రైనా రహీం రాజేందర్ మున్నా పాల్గొన్నారు.

## పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో డాక్టర్ ను అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి

-ఏఐవైఎఫ్ తెలంగాణరాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్

**సూర్య కరీంనగర్ టౌన్**




పశ్చిమ బెంగాల్లోని ఆర్జే మెడికల్ కాలేజీలో రాత్రి విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ను లైంగిక దాడికి పాల్పడి హత్యచేసిన దోషులను కఠినంగా శిక్షించాలని అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగేందర్ డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యులు ఓపిని బందు చేసి నిరసన చేస్తున్న డాక్టర్ల వద్దకు వెళ్లి యుగంధర్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ మాట్లాడుతూ విధినిర్వహణలో ఉన్న డాక్టరపై లైంగిక దాడికి పాల్పడి హత్యచేయడం అమానుష సంఘటన అని దీనిని ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతృతం కాకుండా ఉండేందుకు దోషులను కఠినంగా శిక్షించడంతో పాటు డాక్టర్లకు రక్షణ కల్పించే విధంగా చట్టం రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. చట్ట ప్రకారం సత్వరం శిక్ష పడేలా ఏర్పాటు వ్యవస్థల అవసరమని ప్రాణాలు నిలిపే డాక్టర్ తానే ప్రాణభయంతో చికిత్స అందించాల్సివస్తే అది రోగికి మాత్రమే కాదు ప్రజా ఆరోగ్య వ్యవస్థకు ప్రమాదం అని ఈ హత్యోదంతం విషయంలో ఆ వైద్య కళాశాల పెద్దలే కాకుండా ప్రభుత్వం కూడా బాధ్యత రహితంగా వ్యవహరించిందని ఆరోపించారు.అత్యాచారం జరిగిన తర్వాత ఆ కళాశాల ప్రిన్సిపల్ రిపోర్ట్ ఇవ్వడానికి కూడా ఆలస్యం చేస్తే ఆయనపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ప్రభుత్వం ఆయనను వేరే చోటికి బదిలీ చేసిందని ఇది దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సమాజం ఈ హత్యను ఖండించాలని హత్యకు గురైన డాక్టర్ కు న్యాయం జరిగే వరకూ అఖిల భారత యువజన సమాఖ్య( ఏఐవైఎఫ్) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమిస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగరఅధ్యక్షులు చెంచాల మురళి, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ హరికృష్ణ రెడ్డి, డాక్టర్ వర్షి, డాక్టర్ సతీష్ రెడ్డి,డాక్టర్ అశోక్, డాక్టర్ రాజలక్ష్మి డాక్టర్ సజిత, శోభలతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు,చల్మెడ, ప్రతిమ డాక్టర్లు నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డును అందుకున్న కరీంనగర్ రూరల్ ఏ డి ఈ కొలుపుల రాజు

**సూర్య కొత్తపల్లి**




తెలంగాణ రాష్ట్రం లో నార్తర్న్ ను పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ TGNPDCL 16 జిల్లాల పరిధిలో కరీంనగర్ రూరల్ ఏ డి ఈ కొలుపుల రాజు కు ఉత్తమ ఎంప్లాయ్గాఅవార్డును హైదరాబాదులో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అందజేశారు.

## రీజనల్ ట్రైనింగ్ మేనేజర్ ఉద్యోగం కొరకు నోటిఫికేషన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ జిల్లాలో (01) రీజనల్ ట్రైనింగ్ మేనేజర్ ఉద్యోగం కొరకు కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ పద్ధతిపై భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపినారు.పైన తెలిపిన పోస్ట్ కు అర్హత ప్రమాణం రిటైర్డ్ గెజిటెడ్ ప్రభుత్వ అధికారి అయి ఉండాలి. వయస్సు 62 ఏళ్లు మించకూడదు. 65 సంవత్సరాలు పూర్తి చేయడానికి కనీసం మూడు సంవత్సరాలు మిగిలి ఉన్న రిటైర్డ్ అధికారులకు ప్రాధాన్యత. ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి గ్రాడ్యుయేట్ అయి ఉండాలి. పీజీ- ప్రాధాన్యం, B.Ed వంటి అదనపు విద్యార్హం ఉత్తమం.టీచింగ్/ట్రైనింగ్ ముందస్తు అనుభవం ఉంటే మంచిది.మంచి కమ్యూనికేషన్ స్కిల్ కలిగి ఉండాలి. ప్రభుత్వ కార్యక్రమాలు /కార్యకలాపాలు/ పథకాలు, నియమాలు, విధానాల గురించి తెలిసి ఉండాలి.మంచి ఆరోగ్యంతో కలిగి ఉండాలి. శారీరకంగా దృఢంగా ఉండాలి.నెలవారీ వేతనం 30000/- మొదట ఒక్క సంవత్సరానికి మాత్రమే నియామకం జరుగుతుంది .తర్వాత పని తీరును బట్టి పొడిగించబడుతుంది.డైరెక్టర్ జనరల్, DR.MCRHRD ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ యొక్క మార్గదర్శకాల ప్రకారం రిక్రూట్మెంట్ స్క్రీనింగ్ కమిటీ ద్వారా నియామకం జరుగుతుందనీ తెలిపారు.ఎంపిక ప్రక్రియ ప్రదర్శన /బోధన నైపుణ్యాల 15 నిమిషాలు (30 మార్కులు)వ్యక్తిగత ఇంటర్వ్యూ (10మార్కులు) తేది 13.08.2024 to 24.08.2024 దరఖా స్తులు స్వీకరిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు.

## అల్ఫోర్స్ లో వేడుకగా అట్టహాసంగా శ్రావణ శుక్రవారం, రాఖీ పౌర్ణమి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శ్రావణ మాసం చాలా విశిష్టమైనదని, సకల శుభాలను కలిగిoచేదని తద్వారా సుఖవ oతమైన జీవితాన్ని గడపవచ్చని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక వావిలాలపల్లెలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్ట్స్ లో శ్రావణ లక్ష్మి విశిష్టత తెలిపే సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ప్రారంభానికి ముందు వారు శ్రీమహాలక్ష్మీమాతకు వారు పూజా కార్యక్రమాన్ని ఆచరించి విద్యార్థులందరికి ఆశీ సులందించారు. శ్రావణ మాసంలో శుభకార్యాలను, పుణ్య కార్య క్రమాలను నిర్వహిస్తారని తద్వారా ముక్కోటి దేవతల కృపను పొందగలుగుతామని అభిప్రాయపడ్డారు. అన్నా దమ్ముల, అక్కా చెల్లల బందా న్ని పటిష్టపరిచే రాఖీ పౌర్ణమి ఈ మాసంలోనే వస్తుందని ఈ పండుగ సోదర భావాన్ని పెంపొందించడమే కాకుండా సంబందాలను పటిష్టపరుస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ప్రపంచం వ్యాప్తంగా ఈ వేడుకను చాలా ఆచార సాంప్రదాయాలతో నిర్వహించు కుంటారని గుర్తు చేసారు.వేడుకలలో భాగంగా పాఠశాలను చాలా చక్కగా వివి ధ రకాల వసూ ్తవులతో అలకరించి వివిధ రకాల ముగ్గులు వేసి వన్నె తెచ్చా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాతృ సంస్థ కు బదిలీ అయిన మెప్మా పి.డి. రవీందర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లాలో గత నాలుగు సంవత్సరాల ప్రాజెక్టు డైరెక్టర్ గా పని చేస్తున్న మెప్మా పి డి రవీందర్ తన మాతృసంస్థకు బదిలీ అయ్యారు. వ్యక్తి గత అభ్యర్థన మీద జిల్లా కలెక్టర్ నిన్న ప్రాజెక్టు డైరెక్టర్ విధుల నుండి విడుదల చేశారు. 2007 గ్రూప్ వన్ కు చెందిన రవీందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలు శాఖల్లో పనిచేశారు. వీరు ప్రస్తుతం ప్రాంతీయ ఉపాధి కల్పనాధికారి హోదాలో ఉన్నారు. మెప్మా లో పనిచేస్తున్న కాలంలో కోవిడ్ సమయంలో చురుకుగా పనిచేశారు. వీధి వ్యాపారుల రుణాల విషయంలో కరీంనగర్ జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. ఎన్నికల సమయంలో ఓటర్ అవగాహన కార్యక్రమాల ను విస్తృతంగా నిర్వహించారు. జిల్లాలోని కవులు రచయిత లతో మంచి సాన్నిహిత్యం ఉన్న వీరు జిల్లాలో ప్రభుత్వం తరపున నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల ను విజయవంతం చేశారు. స్వయంగా రచయిత అయిన బెజ్జారపు రవీందర్ 'నిత్య గాయాల నది' అనే కథల సంపుటి ప్రచురించారు. వీరు రాసిన తాటక నవల ప్రసిద్ధి పొందింది.

## సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీకి రాష్ట్ర కన్వీనర్లుగాఎన్నికైన కరీంనగర్ జిల్లా వాసులు

**సూర్య కరీంనగర్ టౌన్**



ఈనెల 18వ తేదీన స్వాతంత్ర సమరయోధుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసింది. దానికి కరీంనగర్ జిల్లా నుండి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరుశురాం గౌడ్ ను ప్రభుత్వం రాష్ట్ర కన్వీనర్లు గా నియమించింది. అనంతరం వారు మాట్లాడుతు వారి నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కుల సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.అంతేగాక ఈనెల 18వ తేదీన జరిగే సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాన్ని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తామని, ప్రతి గీత కార్మికుడు సర్వాయి పాపన్న ఆదర్శంగా తీసుకోవాలని వారు తెలిపారు.



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

జగిత్యాల

శనివారం 17 ఆగష్టు 2024



## ఘనంగా శ్రావణ మాస వేడుకలు

సూర్య -కోరుట్ల



కోరుట్ల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, అష్టలక్ష్మి దేవాలయం, దుర్గాదేవి దేవాలయంలో పట్టణ పురోహితులు పాలెపు రాము శర్మ తో పాటు పలువురి పురోహితులవైదిక నిర్వహణ లో వరలక్ష్మి వ్రత పూజ ను సామూహిక వరలక్ష్మీ వ్రత పూజను ఘనంగా నిర్వహించారు. ముందుగా వాసవి మాత పారాయణం, కుంకుమార్చన, వరలక్ష్మీ వ్రతం, అనంతరం అమ్మవారికి హారతినిచ్చి కార్యక్రమాన్ని ముగించారు. మహిళలు ఒకరికొకరు పసుపుబొట్టు ఇచ్చుకొని ఇచ్చుకోవమ్మా వాయినం పుచ్చుకోవమ్మా వాయినం అంటూ తమతమ కుటుంబం చల్లంగా వుండాలని అమ్మవారి దీవెనలు కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మోటూరి రాజు, కార్యదర్శి బుడికె శ్రీకాంత్, కోశాధికారి నీలి సంతోష్ మహిళాధ్యక్షురాలు కోటగిరి శైలజ, వనితాధ్యక్షురాలు బూస మాధురి, యువజన అధ్యక్షుడు అల్లాడి దినేష్, పురోహితులు గౌతమ్ శర్మ, కృష్ణ శర్మ, సంఘం నాయకులు పొద్దుటూరి జలందర్, మేడి కిషన్, బొడ్ల ఆంజనేయులు, లింగ రామ్మోహన్, నీలి శ్రీనివాస్, గంగిశెట్టి కృష్ణ మహిళలు పాల్గొన్నారు.

## జగిత్యాలలో అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి

సూర్య జగిత్యాల



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద శుక్రవారం మాజీ ప్రదాని అటల్ భిహారి వాజ్ పెయి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ నాడు మాజీ ప్రధాన మంత్రి దేశ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసి జన సంఘ్ నాయకుడిగా, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మూడు సార్లు ప్రధానమంత్రిగా సేవలందించిన మాజీ ప్రధాని, ఋషితుల్య స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, నారేందుల శ్రీనివాస్, ఎండీ శమియుద్ధిన సిరిపురం గంగారాం, గదసు భూమయ్య, కొత్తకొండ బాలయ్య, సంపత్ రావు, ఒడ్డపెళి మురళి, రాజన్న, శిల గంగారాం, అంజన్న, తదితులున్నారు

## నిందితులను ఉరి తీయాలి..

-మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ ఇస్లామియా అధ్యక్షుడు

సూర్య మెట్‌పల్లి



కోల్‌కతాలో యువ డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను ఉరి తీయాలని మెట్ పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ ఇస్లామియా అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ పై కామందులు అత్యాచారం చేసి అత్యంత దారుణంగా హత్య చేయడం దారుణం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజే ఇలాంటి సంఘటన జరగడం సిగ్గు చేటని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వదిలి నిందితులను ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శీ సరస్వతి శిశు మందిర్ లో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

సూర్య కోరుట్ల టౌన్




శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఆనవాయితీ అందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు నిర్వహించారు. వరలక్ష్మి వ్రతాన్ని ఆధ్యా త్మిక పండితులు వినయ్ శర్మ వైదిక నిర్వహణలో చేసారు. ఈ సందర్భంగా వినయ్ శర్మ మాట్లాడుతూ శుక్రవారం దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తా యన్నారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ ప్రబంధకారిని ప్రధాన కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, పాఠశాల కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్,ఆచార్య బృందం, సమితి సభ్యులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## ధర్మపురి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా రామడుగు రవి

సూర్య జగిత్యాల



ధర్మపురిమార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా సారంగాపూర్ మండలం రంగపేట మాజీ ఉపసర్పంచ్ రామడుగు రవిని శుక్రవారం నియమిస్థు ఉత్తర్వులు వెలువడ్డాయి. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి, ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌కు నూతన డైరెక్టర్ రవి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వారి వెంట నాయకులు మసర్థి రమేష్, రాజి రెడ్డి, వాసమ్ శ్రీనివాస్ ఉన్నారు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి

సూర్య -కోరుట్ల



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుట్ల మున్సిపల్ 16వవార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి కోరారు. శుక్రవారం వార్డులో పలు ఖాళీ స్థలాలలో పెరిగిన మొక్కలను, చెట్లను మున్సిపల్ సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు రావన్నారు. నీరు నిలువ లేకుండా చూడాలని, వార్డులో ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మున్సిపల్ జవాన్ పేట విష్ణువర్ధన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 14 వ రోజుకు చేరిన జర్నలిస్టుల దీక్షలు

సూర్య జగిత్యాల



ఇళ్ల స్థలాల సాధన కోసం జగిత్యాల జర్నలిస్టులు చేపట్టిన నిరసన దీక్ష శుక్రవారం 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. జర్నలిస్టుల న్యాయమైన కోరికలు ప్రభుత్వం వెంటనే తీర్చాలని కోరారు. సమస్య పరిష్కారమయ్యే వరకు తాము మద్దతు ఇస్తామని ప్రకటించారు. జగిత్యాల రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు దీక్ష చేపట్టిన జర్నలిస్టులకు తమ సంఘీభావం తెలుపుతూ 14వ రోజు దీక్షలను నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్లస్థలాలు మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రజా సేవ కోసమే పనిచేస్తున్న జర్నలిస్టుల న్యాయమైన కోరికను తీర్చే విధంగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు జమాల్, తిరుపతి, శేఖర్, అబ్దుల్ సలాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీ.యూ.డ.బ్ల్యూ.జే జిల్లా శాఖ అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగుల గోపాలచారి లతోపాటు జగిత్యాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

## అత్యాచార ఘటనకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన..

సూర్య మెట్‌పల్లి

కోల్ కతా లో ట్రైనీ డాక్టర్ పై కామందులు అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనకు నిరసనగా హత్యకు గురైన యువ డాక్టర్ ఆత్మకు శాంతి చేకూరాలని, న్యాయం జరగాలని కోరుతూ.. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ముస్లిం యువకులు కొవ్వత్తుల ప్రదర్శన నిర్వహించారు. అత్యాచార, హత్య నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లీంపుర, గాజులపేట్, ఇస్లాంపుర, బార్కత్పుర యూత్ సభ్యులు పాల్గొన్నారు.




## మాజీ ప్రధాని వాజ్ పేయ్‌కి ఘన నివాళులు

సూర్య- కోరుట్ల



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ప్రధాని వాజపేయి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నవీన్ కుమార్ మాట్లాడుతూఅణువణువు దేశభక్తి,తనువంతా పేద ప్రజానురక్తి మంచితనమే తన శక్తీ,జటిల సమస్యను సైతం ఓర్పుగా పరిష్కరించే యుక్తి సుపరిపాలన దురంధరుడు,అందరు అభిమానించే నిత్య చైతన్య తేజోభాస్కరుడు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి అన్నారు. ఆయన చూపిన మార్గంలో యువత నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెండెం గణేష్ , బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, సుధా వేణి మహేష్, కలల సాయి చందు, తిరుమల వాసు, పోతుగంటి శ్రీనివాస్ గౌడ్, కస్తూరి లక్ష్మీనారాయణ, బెక్కెం అశోక్, గుంటుక నాగరాజు, పీసరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ కార్యాలయంలో రాఖీ పూర్ణమి వేడుకలు

సూర్య జగిత్యాల



జగిత్యాల రూరల్ మండల ఐకేపీ కార్యాలయంలో మహిళ సిబ్బందిచే రాఖీ పౌర్ణమి వేడుకల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆధ్వర్యంలో మహిళ సిబ్బంది మండల ఎపియం, సి.సి.లకు, కార్యాలయ సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు మారు.సత్తవ్వ, సి.సి. బి.మరియా, వి.ఓ.ఏ.లు జె.జల,భాగ్యలక్ష్మి, జయ లక్ష్మి తదితర మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలచే ఘనంగా వరలక్ష్మి వ్రతం

సూర్య,రాయికల్



రాయికల్ పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ లలితాంబిక శక్తిపీఠం ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మి వ్రతాన్ని,అమ్మవారికి అభిషేకాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోత్సవాలు మధ్య వరలక్ష్మి వ్రతం కన్నుల పండుగ జరిగింది.మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు. అనంతరం భరత మహత్యంలో అర్చకులు వివరిం చారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు,మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జలకళను సంతరించుకున్న నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్ట్

- అలుగుదుంకి ప్రవహిస్తున్న మూలవాగు

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలానికి ప్రధాన జల వనరైన నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు శుక్రవారం కురిసిన వర్షానికి జలకళ సంతరించుకుంది. చెరువు నిండి అలుగు దుంకడంతో మూల వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో మూలవాగు ను చూసేందుకు గ్రామస్తులు,¯ైతులు తరలివస్తున్నారు. నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు ద్వారా 2600 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ప్రాజెక్ట్ నిండి మత్తడి దుంకడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి ధరఖాస్తుల ఆహ్వానం

సూర్య జగిత్యాల

2024-25 విద్యా సంవత్సరానికిగాను విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుతున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి అర్హులైన ఎస్సి విద్యార్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జగిత్యాల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె. రాజ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ.20 లక్షల స్కాలర్ షిప్ ఇస్తామన్నారు. కావున యు ఎస్ ఏ, యు కె, యు ఏ ఈ, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యుజిలాండ్‌ల్లోని విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాద్యుయేషన్ చదవాల నుకునె వారు ఈ నెల 13 నుండి www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో ధరఖాస్తులు.

# వందశాతం రుణమాఫీ అయిందని నిరూపిస్తరా - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య-పెద్దపల్లి టౌన్**

రైతులకు మాట ఇచ్చినట్లుగా వంద శాతం రుణ మాఫీ అయినట్లు ప్రజలతో అమోదం పొంది నిరూపిస్తరా అని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే, భీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ గ్రంథాలయ సంస్థ మాజీ మంత్రి రఘవీర్ సింగ్ గంట రాములు, ఉప్పు రాజుకుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పుట్ట మధూకర్ మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి మాజీ మంత్రి హరీష్‌రావును ఉద్దేశించి తన పదవికి రాజీనామా చేస్తవా లేకపోతే అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాస్తవా అని మాట్లాడారని, ఒక ముఖ్యమంత్రి హెూదాలో అలా ఎవరైనా మాట్లాడుతారా అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి మాట్లాడుతున్నారంటే ఎదో గొప్ప సందేశం ఇస్తారని ప్రజలు ఆసక్తిగా చూడాలే కానీ ఈనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు చూసినా మాజీ సీఎంను, బీఆర్ఎస్ పార్టీని దూషించడం



తప్ప ప్రజల సంక్షేమం, అభివృద్ధి గురించి మాట్లాడటం లేదన్నారు. సీఎం మాట్లాడుతున్న తీరు ఆ హెూదాపై ప్రజల్లో నమ్మకం పోతుందని, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో సీఎం మాట్లాడుతుంటే కనీసం చూసే పరిస్థితులు కన్పించడం లేదని విమర్శించారు. పూర్థిస్థాయిలో రుణమాఫీ చేశామంటూ తనకు తానే సర్టిఫికెట్ ఇచ్చుకుని గొప్పలు చెప్పుకోవడం కాదని, నియోజకవర్గ స్థాయిలో స్థానిక ఎమ్మెల్యేలను గ్రామాలకు పంపించి ప్రజలు, రైతులతో వందశాతం రుణమాఫీ జరిగిందని ఆమోదం పొందుతారా అని ఆయన అన్నారు. నూటా ఒక్క ఆంక్షలు పెట్టి రుణమాఫీ చేశామని గొప్ప చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ ఎప్పినట్లుగా రీకాల్ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ సర్కార్‌ను భరిస్తున్నారే తప్ప రీకాల్ వ్యవస్థ ఉంటే ఇప్పటి వరకు ఉపేక్షించేవారు కాదన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో అధికారంలోకి వచ్చి కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసి అన్ని చేశామని చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు దిశా దశ చూపించాల్సిన ముఖ్యమంత్రి మాట్లాడుతున్న తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రైతులను గోసపెట్టి ఇబ్బందులకు గురి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. ఆనాటు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస ప్రభుత్వంలో అప్పటి సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో పాటు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. కానీ ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్కటి అమలు చేయకపోగా ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తోందని అన్నారు. ఆనాడు మహాత్మాగాంధీ చెప్పినట్లుగా స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస పార్టీ ఉండవద్దని ముందే చెప్పారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ,రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మార్కెట్ చైర్ పర్సన్‌గా అవకాశం కల్పించండి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా బీసీ వర్గానికి చెందిన సీనియర్ మహిళ కాంగ్రెస్ నాయకురాలైన ఆలేటి సుశీల తనకు అవకాశం కల్పించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజురాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలిగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని అన్నారు. 2006లో హుజురాబాద్ మేజర్ గ్రామ పంచాయితీ 21వ వార్డులో వార్డ్ మెంబర్‌గా పోటీచేసి విజయం సాధించానని, 2010లో గ్రామపంచాయితీ సర్పంచ్‌గా పోటీచేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయానని అన్నారు. 2015, 2017 సంవత్సరంలో హుజురాబాద్ పట్టణ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా, 2021లో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ ఉపాధ్యక్షురాలిగా, 2023 నుండి హుజురాబాద్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా పార్టీకి సేవలందిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పిలుపు మేరకు 2015లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహిళలకు 33 శాతం మహిళ రిజర్వేషన్ల కోసం జరిగిన ధర్నాలో పాల్గొన్నానని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా అంకితభావంతో పనిచేస్తున్నానని అన్నారు. దశాబ్ద కాలానికి పైగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్న తనకు హుజురాబాద్ మార్కెట్ చైర్ పర్సన్ గా అవకాశం కల్పించాలని కోరారు.

## శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే

**సూర్య ఓదెల**



మండలంలోని బాయమ్మపల్లి గ్రామంలో తన మాతృమూర్తి విజయలక్ష్మి పేరు మీద ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శుక్రవారం రోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు కలిసి ఆయనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్లో జరిగిన రైతు డిక్లరేషన్ లో చెప్పిన ప్రకారం రెండు లక్షల రుణమాఫీ సకాలంలో పూర్తి చేశామని, ప్రజా పాలనలోని ఆరు గ్యారెంటీల లో ఉచిత విద్యుత్తు, 500 గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం లాంటి కార్యక్రమాలను పూర్తి చేసామని నమ్మి ఓటు వేసిన ప్రజలను కడుపులో పెట్టి చూసుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. కొంతమందికి టెక్నికల్ ప్రాబ్లం, రేషన్ కార్డు ప్రాబ్లం వల్ల రుణమాఫీ జరగలేదని సమస్యలు ఉన్నవాళ్లు స్థానిక అధికారులను కలిస్తే సాధ్య సాధ్యాలను పరిశీలించి తరువాత మిగతా వారికి రుణమాఫీ జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గుండేటి అయిలయ్య యాదవ్, ఫ్యాక్స్ చైర్మన్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మేరు సంఘ నూతన కమిటీ ఏర్పాటు

**సూర్య,రాయికల్**



రాయికల్ మేరు సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది. ఇట్టి ఎన్నికల్లో అధ్యక్షులుగా సంగ విశ్వనాథం,ఉపాధ్యక్షులుగా మాడిశెట్టి రాజు,ప్రధాన కార్యదర్శిగా సింగు ఆనంద్, సహ కార్యదర్శిగా రాయిల్ల జనార్దన్, కోశాధికారిగా కొట్టూరి సత్తయ్య,కార్యవర్గ సభ్యులుగా సింగు వినోద్,మ్యాతరి గంగాధర్, రాయిల్ల శాలివాహన్,సింగు గణేష్,మాడిశెట్టి లక్ష్మణ్ లుగా ఎన్నికయ్యారు. వీరితో జిల్లా కోశాధికారి రాపర్తి నర్సయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రాయిల్ల ప్రభాకర్,నరేందర్,రాజేశం,సత్తయ్య,శివ,శ్రీనివాస్,జగదీశ్ పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు పురస్కారాలు

-హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లోని పోలీస్‌స్టేషన్ ఎస్సైగా పని చేస్తున్న బి ఓంకార్ యాదవ్‌కు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసపత్రం అందుకున్నారు. పోలీస్‌శాఖలో తమ విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్ప్రవర్తనతో ఉత్తమ సేవలందిస్తున్న ఎస్సై ఓంకార్ యాదవ్ తో పాటు, కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అశోక్‌లకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రశంస పత్రాలు అందించి అధికారులు అభినందించారు. పోలీస్ శాఖలో ఉత్తమ సేవలందించినందుకుగాను కలెక్టరేట్లో జరిగిన స్వాతంత్ర్యదినోత్సంకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే విజయరమణారావుల చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకోవడం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ పార్టీల కార్యకర్తలు, తోటి ఉద్యోగులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## సుల్తానాబాద్ బంద్ ప్రశాంతం

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపాలిటీ లో బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ దేవాలయాలపై చేస్తున్న దాడులను ఖండిస్తూ బంగ్లాహిందువులకు సంఘీభావం తెలుపుతూ హిందూ ఐక్యవేదిక అధ్వర్యంలో చేపట్టిన సుల్తానాబాద్ పట్టణబంద్ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుండి స్వచ్ఛందముగా వర్తక, వాణిజ్య, వ్యాపారసంస్థలు, మార్కెట్, హెూటళ్లు, సినిమాహాల్లు, స్కూల్స్, కాలేజ్, పెట్రోల్ బంక్‌లు మూసివేశారు. హిందూ ఐక్య వేదిక నాయకులు, సామాజిక కార్యకర్తలు, బిజెపి, ఎబివిపి, మైనార్టీ నాయకులు పాల్గొని బంద్ ను విజయవంతం చేసారు.

## చొప్పదండిలో కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం, కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్

**సూర్య, చొప్పదండి**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పట్ల, అందులో ప్రయాణం కొనసాగిస్తున్న పేదింటి మహిళల్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన బిఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వైఖరిని తప్పుపడుతూ చొప్పదండి మండల, పట్టణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వారి పరిపాలనలో మహిళలకు కనీస గౌరవ, మర్యాదలు ఇవ్వకుండా వారికి ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పించకుండా నిర్లక్ష్యం చేశారని దీన్నిబట్టి వారికి మహిళలపై ఉన్న గౌరవం ఏపాటిదో తెలిసి పోతుందన్నారు. కనీసం అధికారం కోల్పోయి ప్రతిపక్షంలో ఉన్నపటికీ వారి ప్రవర్తనలో మార్పు రాకుండా, మహిళలను కించపరిచేలా రికార్డింగ్ డాన్సులు చేసుకొమ్మంటూ మాట్లాడటం వారి దొరతనానికి నిదర్శనమన్నారు. మొన్నటి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టినప్పటికీ వారి అహంకార ధోరణి మార్చుకోలేదని, ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా నోరు అదుపులో పెట్టుకుని బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ తిరిగినా మహిళలచే చీపురు దెబ్బలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు చిలుముల స్వప్న, పట్టణ అధ్యక్షురాలు గుంటి స్వరూప, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, వల్లాల కృష్ణహారి, మునిగాల సుధాకర్ గౌడ్, చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, పత్తిపాక నరేష్, నాయకులు నిజానపురం చందు, కట్టెకోల లక్ష్మన్, దూస కైలసపతి,రేఖ, సునీత ,పెద్ది రాజేందర్, కోలపురి శ్రీకాంత్, గడమల్ల గంగారాం, జక్కుల జనార్ధన్, రవీందర్ రెడ్డి, మామిడి శ్రవణ్, ఈర్ల కుమార్, పాలూరీ ప్రసాద్, జహంగీర్, కళ్యాణపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ కు సన్మానం

**సూర్య, వీణవంక**



ఇటీవల బదిలీపై నూతనంగా వీణవంక తహశీల్దార్‌గా వచ్చిన గుడూరు లక్ష్మణ్ ని కరీంనగర్ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి దేవునూరి శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌కి పేద,బడుగు,బలహీన వర్గాలకు సంబంధించిన ప్రజలు వచ్చినప్పుడు వారిని అక్కునా చేర్చుకొని సమస్యలు పరిష్కరించాలని, పేదల భూములను పరిరక్షించాలని కోరారు. వీరితో పాటు రాసపల్లి శ్రీనివాస్, దాసారపు అశోక్, ఓరెమ్ నాగేందర్, దేవాలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రత వేడుకలు

-భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

**సూర్య, హుజురాబాద్**



శ్రావణమాసం పౌర్ణమి కంటే ముందు వచ్చే శుక్రవారం రోజున హిందువులు వరలక్ష్మి వ్రతంను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రావణమాసంలో మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించు కుంటారు. ఈ సందర్భంగా మహిళలు తమ ఇళ్ళను శుభ్రం చేసుకుని లక్ష్మీదేవి విగ్రహాన్ని మంటపంలో ప్రతిష్టించి చక్కగా అలంకరింపజేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. సాయంత్రం మహిళలు ఒకరింటికి ఒకరు వెళ్లి పసుపు కుంకుమలు ఇచ్చిపుచ్చుకున్నారు. వరలక్ష్మీవ్రతం సందర్భంగా హుజు రాబాద్ పట్టణంలోని కన్యకా పరమేశ్వరి, సంతోషిమాత, ఆంజనేయ స్వామి, రామాలయం తదితర దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో మహిళలు దేవాలయాలకు రావడంతో భక్తులతో దేవాలయాలన్నీ కిటకిటిలాడాయి.

## నాగంపేట ప్రభుత్వ పాఠశాలకు డెస్క్ బెంచీల వితరణ

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని నాగంపేట ప్రభుత్వ పాఠశాలకు శ్రీ సత్య సాయి సేవ సమితి జమ్మికుంట వారి ఆధ్వర్యంలో విద్యార్థులు కూర్చొని రాసుకోవడానికి వీలుగా ఉండే 12 డెస్క్ బెంచీలను అందించినట్లు సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ పిల్లలకు రాసుకోవడానికి అనుకూలంగా ఉండే విధంగా 12 బెంచ్ లను సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో అందించడం జరిగిందని, పిల్లలు బాబా ఆశీస్సులతో మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు స్వామివారి ప్రసాదం కింద నోట్ బుక్స్, పెన్నులు, పండ్లు, బిస్కెట్లు, చాక్లెట్లు అందించారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శనివారం 17 ఆగష్టు 2024




# పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచుల నిరసన..

## - మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు బైఠాయింపు

## - ఎంపీడీవో ను వెంటనే సస్పెండ్ చేయాలని నినాదాలు

**సూర్య గంభీరావుపేట**

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని మాజీ సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు బైఠాయించి, అక్కడే భోజనం చేసి నిరసన వ్యక్తం చేశారు. 12 గంటలు దాటినా కార్యాలయానికి రాకపోవడం,నిధుల విడుదలలో నిర్లక్ష్యం చేస్తున్న ఎంపీడీవోను వెంటనే సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు పంచాయితీలలో సర్పంచులు అప్పులు చేసి ఇంట్లో ఆడవాళ్ళ మీది బంగారం తాకట్టు పెట్టి గ్రామాలలో అభివృద్ధి చేశామని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏనుగు కేశవరావు ఏడ పోయిన రాజు బాల్య నాయక్ అల్లే సత్యం బాల్ రెడ్డి బాలరాజు పిట్ల సతీష్ గడ్డి హరీష్ చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రొజెక్టర్,కంప్యూటర్ బహూకరణ

**సూర్య తంగళ్లపల్లి**



సారంపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థు లకు విద్యా బోధనలు, మరింతగా ఆస క్తిగా మార్చడం విద్యార్థులకు సులభంగా పాఠాలు అర్ధమయ్యేలా వివరిం చేందుకు గాను,సారంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రామ ప్రజలు 60000 వేల రూపాయల విలువైన ప్రొజెక్టర్, కంప్యూటర్ ను బహుకరించా రు. మాజీ సర్పంచ్ కొయ్యడ రమేష్,అసిస్టెంట్ మేనేజర్ కెనరా బ్యాంక్ గుగ్గిల్ల రమేష్ లు కంప్యూటర్,ప్రొజెక్టం ప్రారంభించారు.ప్రొజెక్టర్,కంప్యూటర్ ను అందించిన గుగ్గిళ్ళ నరేష్ గౌడ్,అమర్ రావు,గుగ్గిల రమేష్, బాలసాని భాస్కర్,బాలుసాని బాలకిషన్, వంశీ సంచుల ఆనందం,సుంకటి ప్రశాంత్, గుగ్గిళ్ళ వినీష్,కూనవేని పర్శరాములు,గాదం సురేష్,తోకల కర్ణాకర్,పాలకుర్తి హరీష్,గుగ్గిళ్ళ మహేష్,కోల చందు,గుగ్గిళ్ళ హరికృష్ణ,గడ్డమీది కిరణ్,బుర్ర ప్రభాకర్, సుంకటి రమేష్,గుగ్గిల లక్ష్మణ్,కోల రమేష్,సిహెచ్ రాజు,బాలుసాని లక్ష్మీప్రసాద్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుల్తాన్ ఎల్లయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిఆర్ అంబేద్కర్ విగ్రహ సుందరీకరణ ప్రదేశం సందర్శన

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన సమీపంలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ చౌరస్తా సుందరీకరణ ప్రదేశాన్ని అంబేద్కర్ అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదిగా సుందరీకరణకు భూమి పూజ జరగడం చాలా సంతోషమని హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి కొరకు డిజైన్ చేసిన ప్లాన్ అంబేద్కర్ విగ్రహానికి, వెనకాల ఉండే గార్డెన్ కు మధ్యలో ప్లేస్ వదిలి పెట్టడం వలన విగ్రహానికి, వెనకాల నిర్మించే గార్డెన్ కు సంబంధం లేకుండా విభజించే విధంగా ఉందని వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. మున్సిపల్ అధికారులు ప్రపంచ మేధావి, పీడిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారి ప్రతిష్టను భంగం కలగకుండా అధికారులు అంబేద్కర్ అభిమాన సంఘాల అభిప్రాయాలను సేకరించి మరో డిజైన్ రూపొందించి, అభివృద్ధి చేయవలసిందిగా వారు కోరారు. అంబేద్కర్ చౌరస్తా సుందరీ కరణ అంశంపై ఆదివారం రోజున రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించడానికి అంబేద్కర్ అభిమాన ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, పెంట స్వరుణ్, తాళ్లపల్లి నాగరాజ్, దొబ్బల ప్రవీణ్ అక్కి సునీల్, నేదూరి శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినిపై దాడికి సిరిసిల్ల వైద్యుల నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**




తెలంగాణ టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 9న కలకత్తాలో మెడికల్ కళాశాల పీజీ విద్యార్థినిపై జరిగిన మానవీయ సంఘటనకు నిరసనగా సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ ముందు డాక్టర్లు నిరసన వ్యక్తం చేశారు.సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆగస్టు 9న కలకత్తాలో మెడికల్ కళాశాలలో విద్య అభ్యసిస్తున్న పీజీ విద్యార్థినిపై లైంగికంగా దాడి చేసి హత్య చేయడాన్ని నిరసిస్తూ సిరిసిల్లాలో డాక్టర్స్,వైద్య విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆసుపత్రుల్లో సెక్యూరిటీని పెంచాలని డాక్టర్ల ప్రాణాలు క్షేమంగా ఉంటేనే రోగులకు మెరుగైన వైద్యం అందుతుందని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వారిపై కఠినంగా శిక్షించాలని డాక్టర్ల బృందం డిమాండ్ చేసింది.ఈ నిరసన కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా టీచింగ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ కందుకూరి అరుణ్, ఉపాధ్యక్షులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్, డాక్టర్ సాంబరాజు,ఏ.సాధన,శ్రావణ్, ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు,పారా మెడికల్ స్టాఫ్స్,బృంది పాల్గొన్నారు.

## రవాణా శాఖవారి ఆధ్వర్యంలో టాక్స్, బకాయిల చెల్లింపులపై కళాప్రదర్శనలు

**సూర్య బొయినిపల్లి**



బోయిని పల్లి మండల కేంద్రము లో వాహనాల రవాణా త్రైమాసిక ఫీజులు, టాక్స్ బకాయిల చెల్లింపులపై తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళాబృందం జిల్లా రవాణా శాఖ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం బోయినిపల్లి మండల కేంద్రము లో కళా ప్రదర్శనలు నిర్వహించారు ఈ సందర్భంగా రవాణా వాహన టాక్స్ లు, బకాయిలు వెంటనే చెల్లించి రవాణా శాఖకు సహకరించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న టాక్స్ లు చెల్లింపులు 50 శాతం పెనాల్టీ తో స్వచ్ఛందంగా రవాణా వాహన వినియోగ దారులు చెల్లించాలని సూచించారు. వాహనాల తనిఖీల్లో అధికారులకు టాక్సీ కట్టని వాహనాలు పట్టుబడితే 200శాతం అధికమైన పెనాల్టీ విధించ బడునని సకాలంలో వాహనాల టాక్సీలు ఫిట్నెనెస్ , ఇన్సూరెన్స్ క్లియర్ గా ఉండాలని తెలిపారు. ప్రయాణ సమయంలో వాహనాలపై వెళ్ళేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని కోరారు రవాణా శాఖ నిబంధనలు తప్పక పాటించాలనీ ప్రజలకు అర్థమయ్యేలా ఆట పాట ల ద్వారా కళా ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరి సంజీవ్, అంతడుపుల ఝాన్సి, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య తంగళ్లపల్లి**



ఓబులాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోచంపల్లి రమేష్ ఆధ్వర్యంలో,రైతులకు రెండు లక్షల రుణమాఫీ సందర్భంగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు పొన్నాల పరశురాములు,కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త అల్వాల లక్ష్మణ్,కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కొత్త రవి,నేరెళ్ల ఆంజనేయులు,కందుకూరి మల్లేశం,కోలా బుచ్చలయ్య,వెంకటేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిరిసిల్ల పట్టణంలో చోటుచేసుకుంది. సిరిసిల్ల పట్టణానికి చెందిన కొండ భాను(35)అనే యువకుడు శుక్రవారం ఉదయం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడు భాను సిరిసిల్ల పట్టణంలోని కొత్తచెరువు సమీపంలో ఆటోమొబైల్ షాప్ నిర్వహిస్తున్నాడు. గత కొంతకాలంగా వ్యాపారం సరిగా లేకపోవడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు తీవ్రం కావడంతో ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తెలిసింది. ఉదయం 6 గంటలకు ఇంటి నుంచి షాపుకు వచ్చిన భాను, తన షాపులోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన భాను తండ్రి పవర్ లూమ్ ఆసామిగా పనిచేస్తున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా క్లాత్ బ్యానర్ ప్రింటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా క్లాత్ బ్యానర్ ప్రింటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక నెహ్రూ నగర్ లోని అంబా భవాని ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా కార్యవర్గ నూతన అధ్యక్షునిగా ధ్యావనపల్లి పండరినాథ్,ఉపాధ్యక్షులుగా కుసుమ కృష్ణ,ప్రధాన కార్యదర్శిగా కుందన విష్ణు,కోశాధికారిగా కుసుమ కమలాకర్,కార్యదర్శిగా బూర నరేష్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా క్లాత్ బ్యానర్ ప్రింటింగ్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు. అసోసియేషన్ సభ్యులకు ఏ సమస్య ఉన్న అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమను నూతన కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యెల్డి చక్రపాణి,గుండేటి రాజేశం,యెక్కలి దేవి శ్రీనివాసు,కోడం వెంకటేశం,గుండేటి వేణు,ఎక్కలదేవి లక్ష్మినర్సు తోపాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బోయినపల్లి కల్వర్టు వద్ద రాకపోకలు నిలిపివేత

**సూర్య బోయినపల్లి.**

బోయినపల్లి మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పంట పొలాల్లో నీరు నిలిచింది. బోయినపల్లి నుండి వేములవాడ వైపు వెళ్లే కల్వర్టు పై నుండి నిరు వెళ్లడంతో రాకపోకలు నిలిపివేసిన ఎస్సై పృథ్వీధర్ గౌడ్. బోయినపల్లి నుండి కోదురుపాక మధ్యలో ఉన్న కల్వర్టు ఉధృతంగా ప్రవహిస్తుంది. భారీ వర్షానికి బయటకు రావద్దని ప్రజలకు సూచించారు.

# రుణమాఫీ అంకెల గారడీ

## రైతు భరోసానే రుణమాఫీ గా చూపించిన ముఖ్యమంత్రి

### - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రైతు భరోసా నే రుణమాఫీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపించాడని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.శుక్రవారం కరీంనగర్ తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అరకొర రుణమాఫీ చేసి రైతును నమ్మించి మోసం చేసారు.అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసమే అబద్దాలు మాట్లాడి..అబద్దాలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అవే అబద్దాలతో పాలన సాగిస్తోంది.నమ్మిన రైతాంగాన్ని కాంగ్రెస్ అత్యంత గోరంగ మోసం చేసింది అని అన్నారు.ఒకే వేదికపై రుణమాఫీ గురించి మంత్రుల తలోమాట.అబద్దాలు ఆడుతూ అడ్డంగా దొరికిన మంత్రులు.. భట్టి విక్రమార్క రుణమాఫీకీ 6 వేల కోట్లు విడుదల%ొ% తుమ్మల నాగేశ్వరరావు రుణమాఫీ కీ 31 వేల కోట్లు విడుదల అంటున్నారు.రూ.2 లక్షల రుణమాఫీ గెలిచిన వెంటనే (డిసెంబరు




9) ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోట గొప్పలు ప్రజలు చెప్పిన విషయం అందరూ విన్నారు.రుణమాఫీ అంటూ రాష్ట్రంలోని అన్ని గుడుల మీద ఒట్లు పెట్టిన రేవంత్ రెడ్డి దేవుళ్లను కూడా మోసం చేశాడు.. చివరకు సగం మంది రైతులను మోసం చేసారు అని అన్నారు.బీఆర్ ఎస్ సర్కారు 2018లో రూ.లక్ష వరకు రుణమాఫీకి 36.68 లక్షల లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నాం.ఇప్పుడు కాం గ్రెస్ సర్కారు రూ.2 లక్షల వరకు రుణమాఫీకి మూడు విడతల్లో సుమారు 23.75 లక్షల మంది రైతులకు మాత్రమే, ఇచ్చి దాదాపు 46.25 లక్షల రైతులు రుణమాఫీకి నోచుకోలేకపోతున్నారు అని అన్నారు. 23.75 లక్షల మంది రైతులకే రుణమాఫీ చేస్తే.! మరి మిగతా రైతుల సంగతి ఏంటి..?రెక్కాడితే కాని డొక్కాడని పేద కుటుంబం సాగు కోసం బ్యాంకులో తీసుకున్న వేలల్లో లోన్.. కాంగ్రెస్ రుణమాఫీతో తీరుతుందని, రైతులు ఆశపడ్డారు. అన్ని అర్హతలున్నా ఆయన రుణం మాఫీ కాలేదు. దిక్కుతోచని పరిస్థితుల్లో రైతన్నలు వున్నారని అన్నారు.డిసెంబరు 9న రూ.15 వేల రైతు భరోసా అన్న ముఖ్యమంత్రి హామీలు నీటి మీది రాతలే అని తేలిపోయింది అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ విలీనం గురించి పై స్పందించిన కొప్పుల ఈశ్వర్ ఇది పూర్తిగా అవాస్తవం అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కి లక్షల కార్యకర్తలు ఉన్నారన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్, మాజీ మేయర్ రవిందర్ సింగ్ పాల్గొన్నారు.

# 'పోషణ-ఆరోగ్య జాతర'పై సమీక్ష

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో త్వరలో నిర్వహించనున్న 'పోషణ-ఆరోగ్య జాతర'పై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టోరేట్‌లోని సమావేశ మందిరంలో యునిసెఫ్ ప్రతినిధులతో కలిసి శుక్రవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ, ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో 'పోషణ-ఆరోగ్య జాతర' కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్యారోగ్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, మెప్మా, ఐ.కె.పి శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలు తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాజాత, నాటిక వంటి కార్యక్రమాలతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, యునిసెఫ్ అధికారులు డాక్టర్ క్యాతీ తివారి, బి.వి.సుబ్బారెడ్డి, అడిషనల్ డిఆర్‌డిఓ సునిత, డి.ఎం.హెచ్.ఓ సుజాత, మెడికల్ ఆఫీసర్ సౌమ్య, పంచాయతీ రాజ్ ఏఓ ఫరీదుద్దీన్, ఎంపీడీవో, ఎంపీఓ, సిడిపిఓలు, పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.



**-మానకొండూరులో పాఠశాల పరిశీలన**

పోషణ ఆరోగ్య జాతర నిర్వహణకు గాను మానకొండూరులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి పరిశీలించారు. ఇదే పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్ర సొంత భవనాన్ని కూడా పరిశీలించారు. ఆరోగ్య పోషణ జాతర నిర్వహణకు ఉన్న సౌకర్యాలను గురించి స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోషణ జాతరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, మానకొండూర్ తహసిల్దార్ రాజేశ్వరి ఉన్నారు.

### దళిత మహిళా కార్మికురాలిపై

# ఓ కార్మిక నాయకుడు, అతని కుటుంబ సభ్యులు దాడి

### -తీవ్ర రక్త గాయంతో పోలీసులకు ఫిర్యాదు



**సూర్య-గోదావరిఖని**

ఇక్కడి సింగరేణి సంస్థ జిడికె-1 అండ్ 3 బొగ్గు గనిలో జనరల్ మజ్దూర్ గా పనిచేస్తున్న జనగామ స్వప్న పై బుధవారం అర్ధరాత్రి ఓ కార్మిక సంఘం నాయకుడు, అతని కుటుంబ సభ్యులు, అనుచరులు విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే స్వప్నతో పాటు విధులు నిర్వహించే ప్రవీణ్ అతని భార్య సౌమ్య ఇద్దరు కలిసి స్వప్న ఇంటి వద్ద పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటుండగా అక్కడికి దేవేందర్ అనే మరో కార్మికుడు కేక్ తీసుకుని వచ్చాడు. దేవేందర్ కు సంబంధించి వ్యక్తిగత కుటుంబ గొడవలను వారికి చెప్పుకొని బాధపడ్డ అతనికి కొంతసేపటి తర్వాత సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) కి చెందిన మడ్డి ఎల్లయ్య నుండి ఫోన్ వచ్చింది. నువ్వు ఉన్న ఇంటి ముందు ఉన్నాను బయటికి రా అంటూ ఎల్లయ్య అతనికి ఫోన్ లో చెప్పగా బయటికి వెళ్లిన దేవేందర్ కొంత సమయం వరకు రాకపోవడంతో తాము ఆందోళనకు గురైనట్లు స్వప్న తెలిపారు. ఆ తర్వాత దేవేందర్ తమ వద్ద ఉన్న ప్రవీణ్ కు ఫోన్ చేసి సింగరేణి స్టేడియం వద్దకు రావాలి అంటూ చెప్పగా అందరం కలిసి ఏమైందో అని అనుకుని కారులో వెళ్ళడం జరిగిందని, అప్పటికే దేవేందర్, ఎల్లయ్య కారులో ఉండి తమ కారును వెంబడించాలని చెప్పగా తాము కూడా వారి వెనుక వెళ్ళామని, చివరకు ఎల్లయ్య ఇంటికి తీసుకు వెళ్లినట్లు స్వప్న చెప్పారు. మొదటగా ఎల్లయ్య ఇంట్లోకి ప్రవీణ్ అతని భార్య సౌమ్య వెళ్ళగా చాలా సమయం వరకు వారు రాకపోవడంతో ఏం జరుగుతుందో అని చూసేందుకు తాను ఎల్లయ్య ఇంటి ముందుకు వెళ్లడం జరిగిందని, వెంటనే ఎల్లయ్య అతని కుటుంబ సభ్యులు, మరి కొంతమంది తనపై విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు స్వప్న తెలిపారు. వెంటనే తాను పోలీసులకు సమాచారం అందించడం జరిగిందని, అక్కడికి వచ్చిన పోలీసులు తనను ప్రభుత్వాసుపత్రికి పంపించి వైద్య సేవలు ఇప్పించడం జరిగిందని, మరుసటి రోజు ఉదయం పోలీస్ స్టేషన్ లో తనపై జరిగిన దాడిని, నీచమైన పదజాలంతో దూషించిన తీరును వివరిస్తూ ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. అయితే ఈ ఘటనలో కేవలం ఒక దళిత మహిళ అనే ఒకే ఒక కారణంతో న ద ర ం నాయకుడు, అతని కుటుంబ సభ్యులు తనపై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరచడం జరిగిందని, ఇప్పటివరకు పోలీసులు కనీస చర్యలు తీసుకోకపోవడం తనకు బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తన సామాజిక వర్గం పేరును ప్రస్తావిస్తూ తిట్టడమే కాకుండా, జుట్టు పట్టి ఈడ్చుకుంటూ తోసివేసి ఇష్టం వచ్చిన రీతిగా తనపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలంటూ స్వప్న వేడుకున్నారు. ఇదిలా ఉండగా ఎల్లయ్య సైతం పోలీసులకు స్వప్న కు వ్యతిరేకంగా ఫిర్యాదు చేయడం, పోలీసులు కూడా ఆ ఫిర్యాదుకు మాత్రమే ఎక్కువగా ప్రాధాన్యత నివ్వడం చూస్తుంటే తెర వెనుక నుండి రాజకీయ ఒత్తిడి ఉన్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. మొత్తానికి ఒక దళిత మహిళకు జరిగిన అన్యాయంపై స్థానికంగా ఉన్న దళిత సంఘాలు, సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాలు సైతం ప్రేక్షక పాత్ర వహించడం చూస్తుంటే ఆ కార్మిక నాయకుడికి ఉన్న బలం ఏంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పోలీసులు తనకు న్యాయం చేస్తారని నమ్మకాన్ని తనకుందని స్వప్న తెలిపారు.

# దుమ్ము ధూళి లేవకుండా వాటర్ స్ప్రే

**సూర్య, సెంటినరీ కాలనీ**

సూర్య ఎఫెక్ట్

పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలోని కలవచర్ల, సెంటినరీ కాలనీ తదితర ప్రాంతాల్లో దుమ్ము ధూళి లేవకుండా శుక్రవారం ఉదయం కాంట్రాక్టర్ వాటర్ స్ప్రే చేయించారు. ఈనెల 12వ తేదీన 'ఆర్&బి సగం రోడ్ల నిర్మాణం... దుమ్ము ధూళితో ఇబ్బందులు' అనే వార్త ప్రచురించగా, అధికారులు స్పందించారు. వర్షాకాలం అయినప్పటికీ వర్షాలు సరిగ్గా పడని టైం లో పలు ప్రాంతాల్లో మధ్యంతరంలో ఆగిన 'ఆర్&బి రోడ్లపై భారీ వాహనాలు నడవడం తో దుమ్ము దూళి భారీగా వెలబడుతుంది. వాటర్ ట్యాంకర్ ద్వారా స్ప్రే చేయించిన రెండు గంటల తర్వాత వర్షం పడడంతో దుమ్ము దూళి లేవడం లేదు.



# రామగిరి ఖిల్లా అభివృద్ధికి చర్యలు

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని రామగిరి ఖిల్లా ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి రామగిరి ఖిల్లా అభివృద్ధి పై రివ్యూ నిర్వహించారు.రామగిరి ఖిల్లా పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు, రామగిరి ఖిల్లా చరిత్ర, ప్రాముఖ్యత తదితర అంశాల పై కలెక్టర్ ఆరా తీశారు.పర్యాటకంగా రామగిరి ఖిల్లా అభివృద్ధి చేసేందుకు వీలుగా బేగంపేట నుంచి రోడ్డు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. రామగిరి ఖిల్లా అభివృద్ధి చేయడం ద్వారా మన జిల్లాలో మంచి పర్యాటక ప్రాంతం ఏర్పాటు అవుతుందని, దీనికి సంబంధించి కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు, రామగిరి తహసిల్దార్ రాంచందర్ రావు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంప్ సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గ్రామంలో వైద్యుల నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరు హెల్త్ క్యాంపులు సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. తమ ఇంటి ప్రాంతాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎప్పటి కప్పుడు శాంటేజ్ చేసుకుంటూ బ్లీచింగ్ చల్లారని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్, పల్లి గంగాధర్ తో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ 6 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

**సూర్య, హుజురాబాద్ రూరల్.**

హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో శుక్రవారం పిడిఎస్ బియ్యంను పట్టుకున్నట్లు హుజరాబాద్ టౌన్ సిఐ జి తిరుమల్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం... పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా గందె శ్రీ తిరుపతి అనే వ్యక్తి మోపెడ్ పై రెండు ప్లాస్టిక్ బ్యాగులతో వెళ్తూ పోలీసులను చూసి పారిపోవడంతో అతడిని పట్టుకోగా తాను కందుగుల మహాలక్ష్మి రైస్ మిల్ ఓనర్ ముషం వెంకటేశ్వర్లు కు పిడిఎస్ బియ్యాన్ని అమ్ముతానని తెలిపారు. అతనితో రైస్ మిల్క్ వెళ్ళగా6 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం లభించిందని అన్నారు. మోపెడును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ఇచ్చే పిడిఎస్ బియ్యాన్ని ఎవరు విక్రయించడం గాని కొనడం గాని చేయరాదని ఆయన అన్నారు.

# గీత కార్మికుల సమస్యల పరిష్కార బాధ్యత మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తీసుకోవాలి

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్‌గౌడ్

**సూర్య, జమ్మికుంట రూరల్**

గీత కార్మికుల సమస్యల పరిష్కార బాధ్యత రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తీసుకోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ముందస్తు జయంతి వేడుకలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలోని ప్రధాని కూడలి వద్ద గ్రామంలోని గీత కార్మికులు గౌడ కులస్తులు వివిధ కుల సంఘ నాయకులతో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గండి రంజిత్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల గౌడ కులస్తుల సమస్యల పైన నిర్లక్ష్యం వహించకుండా పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జనగామ జిల్లా



పేరును సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మార్చాలని, అదేవిధంగా హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పైన పాపన్న విగ్రహాన్ని నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత తీసుకోవాలని రంజిత్ కుమార్ గౌడ్ పొన్నం ప్రభాకర్ గౌడ్‌నీ విజ్ఞప్తి చేశారు. సంవత్సరాలు గడుస్తున్న తాడిచెట్టుపై నుండి పడి మృతి చెందిన గీత కార్మికులకు నేటి వరకు ఎక్స్రేషియా అందలేదని, 50సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు పింఛన్లు రావడం లేదని, గత ప్రభుత్వం లాగా నిర్లక్ష్యం చేయకుండా లబ్ధిదారులకు, బాధిత కుటుంబాలకు ఎక్స్రేషియా పింఛన్లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గీత వృత్తిపై ఆధారపడుతున్న ప్రతి ఒక్క గీత కార్మికునికి కాటమయ్య రక్షణ కవచం మోకులను అందించాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఇస్తానన్న మోపేడ్ వాహనాలు నిరుపేద గీత కార్మిక కుటుంబాలకు, నిరుద్యోగ యువకులకు రుణాలు అందిస్తానని మోసం చేసిందని, ఈ యొక్క కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అయినా ప్రత్యేక దృష్టి సారించి పై సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోరపల్లి మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పల్లె రవి గౌడ్, పడాల లక్ష్మయ్య గౌడ్, ఇల్లందుల సంపత్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ గౌడ్, పల్లె లవ కుమార్ గౌడ్, గండి చంద్రమోహన్ గౌడ్, ఉయ్యాల బాలరాజు గౌడ్, అరెల్లి మొగిలి గౌడ్, గండి యాదగిరి గౌడ్, బండ సంపత్ గౌడ్, తాళ్లపల్లి వీరన్న గౌడ్, నూతికాడి తిరుపతి గౌడ్, ఉయ్యాల హరీష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గిరవేణ రాజయ్య యాదవ్, కొత్తగట్టు సంపత్, తాటిగంటి వీరస్వామి, కడవేరుగు సంపత్, కడవేరుగు శంకర్, మొగిలిపాక లక్ష్మణ్ గౌడ్, మొగిలి పాక శ్రీనివాస్ గౌడ్, ఉయ్యాల రాకేష్ గౌడ్, నల్లగాశ రాజయ్య యాదవ్, గిరవేన శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాం ఎమ్మెల్సీ నియామకం పట్ల హర్షం

**సూర్య, హుజురాబాద్**



ప్రొఫెసర్ కోదండరాంను ఎమ్మెల్సీగా కాంగ్రెస్ ప్రభుత్వం నియమించినందుకు టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కె ర రాజు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్రం కోసం నిరంతరం కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ను ఎమ్మెల్సీగా నియమించినందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు, తెలంగాణ మంత్రి వర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులను గుర్తిస్తూ, గౌరవిస్తూ సముచిత స్థానం కల్పించడం గొప్పదని అన్నారు. ప్రజలందరికీ నాణ్యమైన, ఉచిత విద్యను అందించేందుకు, విద్యావ్యవస్థ పటిష్ట పరిచేందుకు కోదండరాంను మంత్రివర్గంలోకి తీసుకుని విద్యాశాఖను కేటాయించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**ప్రజా ఉద్యమానికి గౌరవం..**

తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన ప్రొఫెసర్ కోదండరాంకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ప్రజా ఉద్యమానికి గౌరవం ఇచ్చినట్లు అని హుజురాబాద్ జేఏసీ చైర్మన్ ఆవునూరి సమ్మయ్య అన్నారు. ఆయన ఎమ్మెల్సీగా ప్రమాణంచేయడం పట్ల జేఏసీ నాయకులు ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, పొడిశెట్టి వెంకటరాజం, భీమోజు సదానందంలు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

-క్షమాపణ చెప్పాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డిమాండ్

**సూర్య కరీంనగర్ టౌన్**



మహిళల ఉచిత బస్సు సౌకర్యం పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చర్ల పద్మ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు ప్రజలను మోసం చేసి అధికారం కోల్పోగానే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన చూసి ఓర్వలేక కెటిఆర్ మహిళల ఉచిత బస్సు రవాణ సౌకర్యం పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.కెటిఆర్ వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని లేకపోతే మహిళల ఆగ్రహానికి గురిగాక తప్పదని అన్నారు. చర్ల పద్మ మాట్లాడుతూ మహిళలలు పని లేకుండా బస్సులల్లో తిరుగరని ఎంతో బాధ్యతతో కుటుంబాన్ని నెట్టుకొస్తారని అవినీతి డబ్బులతో కళ్ళు నెత్తికెక్కిన కెటిఆర్ మహిళలను అవమాన పరుస్తున్నాడని వెంటనే క్షమాపణ చెప్పకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో తాజొద్దిన్, ముక్క భాస్కర్,షబానా మహమ్మద్,ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, రజితా రెడ్డి, మెరుగు స్వప్న, మాలోతు మహాలక్ష్మి, అస్తపురం తిరుమల, నెన్నెల పద్మ,రాచర్ల లత, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జిడి రమేష్, కుర్ర పోచయ్య,మహమ్మద్ చాంద్, దండి రవీందర్,షేక్ షెహెన్ష, సుదర్శన్, మిరాజ్,అష్రఫ్,మాసుంఖాన్,పాంద్రాల లింగమూర్తి,పెద్దిగారి తిరుపతి,జిలకర రమేష్,గణపతి,అనీఫ్,జమిల్,రాజ్‌కుమార్,అబ్దుల్‌భారీ,బషీర్,సయ్యద్ ఖలీల్,అనిల్,జుబెర్,సతీష్‌రావు,ఇమ్రాన్, లింగంపల్లి లక్ష్మణ్, ఆంజనేయులు, కీర్తి కుమార్,ఆల్వాల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి పట్టణ బంద్ విజయవంతం

**సూర్య,చొప్పదండి**



బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అరాచకం హత్యాకాండలకు నిరసనగా హిందూసంఘాల ఐక్యవేదిక ఇచ్చిన చొప్పదండి బంద్ ప్రశాంతంగా ముగిసింది.చొప్పదండి పట్టణంలో వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. చొప్పదండి పురవీధుల గుండా హిందూ వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఐక్య వేదిక వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి కృష్ణ, హిందూ సంఘాల ఐక్య వేదిక సభ్యులు కొల్లూరి ఆనందం, దండె లింగన్న, చేపూరి సత్యనారాయణ, బత్తిని ప్రశాంత్, మోలుమురి రమేష్, పొన్నాల తిరుపతి, దూస రాము, ఎన్నం మునిందర్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయ్ వర్ధంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో మండల బిజెపి శాఖ ఆధ్వర్యములో శుక్రవారం మాజీ ప్రధాని వాజ్ పేయ్ వర్ధంతిని బిజెపి నేతలు ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి తో పాటు నేతలంతా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని వాజ్ పేయ్ దేశ పురోగతి కోసం ఎంతో పరితపించి, గణనీయమైన కృషి చేశారన్నారు. వాజ్ పేయ్ 1998 నుండి 2004 వరకు మూడు సార్లు ప్రమాణ స్వీకారం చేశారని, పార్టీ అగ్రనాయకులలో ఒకరుగా ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన కాలంలో దేశాభివృద్ధికి పునాది వేయడం జరిగిందన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెల్ల సుధాకర్, మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి సదానందం, కుమార్, గోవింద రెడ్డి, వీరాస్వామి, రాజమల్లు, సమ్మయ్య, కుమార్, వెంకటేశ్, రవీందర్, హరీశ్, అజయ్, నవీన్, కమలాకర్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం..

**సూర్య -చిగురుమామిడి.**



మండలంలోని సుందరగిరి శ్రీలక్ష్మి నర సింహ వెంకటేశ్వర ఆలయంలో రైతులు కాంగ్రెస్ నాయకులు శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీపై రైతులు కాంగ్రెస్ నాయకుల సంబరాలు జరుపుకున్నారు. అనంతరము వెంకటేశ్వర ఆలయము నుండి హుజురాబాద్ క్రాస్ అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మండల ఇన్చార్జి ఎస్ఎల్ గౌడ్, సుందరగిరి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎనగంధర్ లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గందె రాజయ్య, మండల కాంగ్రెస్ నాయకురాలు స్వప్న, మహిళా మండల అధ్యక్షురాలు ఓరుగంటి భారతి దేవి, నునిగొప్పుల ఐలయ్య,జీల అనిల్, వంతడుపుల బిక్షపతి, శ్రీ మూర్తి శ్రీనివాస్, జీల సంపత్, ఎనగందుల శివకుమార్, ఉల్లంపల్లి కాంగ్రెస్ నాయకుడు శివకుమార్, పాల్గొన్నారు.

## సుడా చైర్మన్ ను కలిసిన టిఎన్జీవో నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సుడా కార్యాలయంలో టిఎన్జీవో నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సంధర్భంగా ఛైర్మన్ ను శాలువాతో సన్మానించారు.

## హుజురాబాద్ లో కేటీఆర్ ఫ్లెక్సీ దహనం

**సూర్య, హుజురాబాద్**



మహిళలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం హుజురా బాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న గౌరవాన్ని చూసి ఓర్వలేని కేటీఆర్ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మహిళలకు సరైన గుర్తింపు ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చి ముందుకు నడిపించేలా కార్యక్రమాలు చేపడితే చూసి భరించలేకపోతున్నారని అన్నారు. ఆయన చేసిన మాటలకు కేటీఆర్ మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు యేముల పుష్పలత, ఆలేటి సుశీల, లంకదాసరి లావణ్య, సొల్లు సునీత, కడారి తిరుమల, పుల్ల రాధ, శీలగాని లక్ష్మి, కరీమా, స్వరూప, సుజాత, అరుణ, మనోహరా దేవి, నిరంజని, నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, కొలిపాక శంకర్, మిడిదొడ్డి రాజు, ఎండి అఫ్సర్, గంట కిరణ్ రెడ్డి, సొల్లు దశరథం, సందమల్ల బాబు, విజేందర్, రఘుపతి, రొంటాల సందీప్, కుర్ర శ్రీనివాస్ గౌడ్, కెఆర్ బిక్షపతి, ఎండి షాదిక్, గడ్డం రాఘవేంద్ర, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయిపేట ఆర్టీసీ బస్సును పునర్ ప్రారంభం

-డి ఏం రవీంద్రనాథ్ వెల్లడి

**సూర్య సైదాపూర్**



సైదాపూర్ మండలం హుజురాబాద్ నుండి సర్వాయిపేట వరకు కు ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు హుజురాబాద్ వయ సైదాపూర్ నుండి సర్వాయిపేట వరకు కు ఆర్టీసీ బస్సును పునర్ ప్రారంభం చేస్తున్నమని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ప్రకటనలో తెలిపారు. కావున బస్సు సౌకర్యం ఉన్నందున ప్రయాణికులు ప్రజలు మహిళలు ఆర్టీసీ బస్సులు ప్రయాణం చేయాలని కోరారు.

## రైతు రుణమాఫీ అంకెల గారడి

-బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్‌నాయకులు న్యాయవాది కట్టెకోల లక్ష్మణ్ కుమార్

**సూర్య, కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ ఒక అంకెల గారడీ అని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయ వాది లక్ష్మణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే వేదికపై రుణమాఫీ గురించి మంత్రులు తలొక మాట చెబుతూ అబద్ధాలు ఆడుతూ అడ్డంగా దొరికారని తెలిపారు. గెలిచిన వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. తక్షణమే రైతులకు ఇచ్చిన పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలని తెలిపారు.

# ఘన చరిత్ర కలిగిన కల్వల ప్రాజెక్టు నేడు అధ్వాన పరిస్థితి వచ్చింది

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య శంకరపట్నం / హుజురాబాద్**



శంకరపట్నం మండలం కల్వల ప్రాజెక్టుకు ఎంతో ఘన చరిత్ర ఉందని, శంకరపట్నం, వీణవంక మండలాల్లో 2030 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్న ప్రాజెక్టు పరిస్థితి నేడు అధ్వాన స్థితికి వచ్చిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కల్వల ప్రాజెక్టుకు గండి పడిన ప్రదేశాన్ని స్థానిక శంకరపట్నం మండల బిజెపి శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సాగునీరు కోసం ఎంతో ఉపయోగకరమైన కల్వల ప్రాజెక్టు విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. శంకరపట్నం, వీణవంక మండలాల కు సాగనీరు అందించడమే కాకుండా సైదాపూర్, హుస్నాబాద్, శంకరపట్నం మండలాల నుండి 422 కిలోమీటర్ల మేర క్యాచ్ మెంట్ ఏరియాను ఈ ప్రాజెక్టు కలిగి ఉందన్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాజెక్టు పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. మొత్తం ప్రాజెక్టు పూడిక నిండిపోయిందని, ఇటీవల కురిసిన వర్షాలకు గడ్డి పడిందని, ఫలితంగా వందల ఎకరాలు ముంపునకు గురికాదంతో రైతులు, తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రతి ఏటా ఇదే తంతు జరుగుతున్న ప్రాజెక్టు మరమ్మతు అభివృద్ధి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రధానంగా రైతులకు, మత్స్యకారులకు ఉపయోగకరమైన ఈ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా కల్వల ప్రాజెక్టు విషయంలో తగిన చర్యలు తీసుకుని, ప్రాజెక్టు కు శాశ్వత, యుద్ధ ప్రాతిపదికన వెంటనే మరమ్మతులు పనులు చేపట్టి, ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమం లో పాల్గొన్నవారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా అధికార ప్రతినిధిలు అలివెల్లి సమ్మిరెడ్డీ జెల్ల సుధాకర్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు దండు కొమురన్న అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డీ బిజెపి మండల అధ్యక్షులు ఏనుగుల అనీల్ వినవంక మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి తిరుపతి రెడ్డి , మల్లేష్ జంగా జయపాల్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు దాసరపు నరేందర్ కొయ్యడ అశోక్ జనపాట్ల రాజిరెడ్డి సతీష్ కొయ్యడా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరలక్ష్మి వ్రతం వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



శ్రావణ మాసం సందర్భంగా మగువా కిట్టి ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం వేడుకలు చాలా ఘనంగా చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిట్టి నిర్వాహకురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, సాహితీ ,సంధ్య ,లావణ్య, కృష్ణవేణి, శ్వేత ,రాధా, ఉమా ,సంగీత లక్ష్మి, శాలిని ,లక్ష్మి, ప్రవళిక తదితరులు పాల్గొనడం జరిగింది.

## వాకర్స్ అటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్ టౌన్**



శాతవాహన యునివర్సిటీ లోని శాతవాహన వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహించారు.ఈ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వాకర్స్ వయసుతో సంబంధం లేకుండా వాకింగ్ తో పాటు ఆటలు ఆడటం వల్ల శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండడానికి తోడ్పడుతుందని అన్నారు.వాలీబాల్ టోర్నమెంట్ లో రాజేశం మరియు శ్యామ్ సుందర్ టీం విన్నర్స్ గా నర్సింగం టీం రన్నర్స్ గా ఉన్నారు. నరేందర్ రెడ్డి చేతుల మీదుగా వీరికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పోచయ్య పటేల్,పెరుక రాజేందర్,హరీష్,ఫనీ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అస్థపురం రమేష్,అస్థపురం తిరుమల,మల్లిఖార్జున్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

### - ఎడ్లబండి పై ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేస్తూ ఎలిగేడు మండల కేంద్రంలో శుక్రవారం రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతగా ఎడ్లబండి తో ర్యాలీ నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని వరంగల్ డిక్లరేషన్ లో హామీ ఇచ్చిన విధంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపించారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతగా మండల కేంద్రంలో రైతులతో కలిసి ఘనంగా ర్యాలీ నిర్వహించామని అన్నారు.గత ప్రభుత్వాలు చేయని విధంగా మన ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశారని కొంత మంది రైతులకు సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కాకపోతే వాటిని కూడా తొందరలోనే రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు.

## అక్స మజీద్ నూతన కమిటీ ఎన్నిక

**సూర్య చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని అక్సా మజీద్ నూతన కమిటీ ఎన్నికలు అధ్యక్షులు ముసదిక్ హఫీస్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగాయి.ఈ ఎన్నికలో అధ్యక్షులుగా ఎండి షాదుల్లా, ఉపాధ్యక్షులుగా ఎండి అస్గర్ అలీ, ఎండి హైమత్ హుస్సేన్, ఎండి హెబాలీ,ప్రధాన కార్యదర్శిగా ఎండి ముస్తఫా,కార్యదర్శిగా ఎండి.శంషొద్దీన్, ఎండి ఫయాజ్,కోశాధికారిగా ఎండి నాసర్,ఎండి జలీల్ తో పాటు పలువురు సభ్యులను ఎన్నుకున్నారు.

## రైస్ మిల్‌ను పరిశీలించిన జిల్లా పంచాయతి అధికారి

**సూర్య సుల్తానాబాద్**



ఎలిగేడు మండలం ర్యాకల్దేవ్ పల్లి శివారులో గల శ్రీమల్లికార్జున రైస్ మిల్ నుండి విడుదలవుతున్న మురుగు నీరును నారాయణపూర్ ఎస్సారెస్పీ కెనాల్ లోకి వదలడం వల్ల దుర్వాసన, దోమలతో కెనాల్ చుట్టుపక్కల కుటుంబాలు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నారాయణపూర్ మాజీ ఎంపీటీసీ మండల రమేష్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా, సమస్యపై స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత శుక్రవారం రైస్ మిల్ ను పరిశీలించారు. తక్షణమే కెనాల్ లో నిలిచిపోయిన మురుగు నీటిని తీసివేయాలని రైస్ మిల్ యాజమాన్యాన్ని ఆదేశించారు. రైస్ మిల్ ఆవరణలో ఎలాంటి మురుగునీరు నిలువ ఉంచారాదని తెలిపారు. డిపివో వెంటఎంపీడీవో దివ్యదర్శన్ రావు, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి , నారాయణపూర్ గ్రామ కార్యదర్శి మంగా రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు. సమస్య పై స్పందించి రైస్ మిల్ ను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీఓ, తహశీల్దార్, గ్రామ కార్యదర్శి లకు మాజీ ఎంపీటీసీ మండల రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేత్రదాత సంస్మరణ సభ

**సూర్య ఓదెల**



మండలం మడక గ్రామానికి చెందిన నేదురు రాజ కొమురయ్య ఇటీవల మరణించడంతో ఆయన సంస్మరణ సభను వారి స్వగృహంలో నిర్వహిం చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి ఆధ్వర్యంలో వచ్చిన బంధువులకు మిత్రులకు శరీర, అవయవ దానాల పై అవగాహన కలిగించారు. నేత్రదాత కొమురయ్య నేత్రాల ద్వారా ఇద్దరికీ చూపుము ప్రసాదించారని ఆయన అన్నారు. నేత్ర దానానికి సహకరించిన వారి కుటుంబ సభ్యులను ఆయనఅభినందించారు.

## ఇంటి పరిసరాల్లో నిల్వవున్న నీటిని తొలగించాలి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్దకల్వల గ్రామంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా, ఇంటింటికి వెళ్లి నీరు నిల్వ ఉండ చూడాలని పంచాయతీ కార్యదర్శి దేవరనేని నిశాంత్ రావు సూచించారు. అలాగే ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించాలని, ప్రజలకు అవగాహన కల్పించారు.

## త్రివేణి రైస్ మిల్‌లో అగ్నిప్రమాదం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని భోజన్నపేట గ్రామం లోని త్రివేణి ఇండస్ట్రీ రైస్ మిల్లో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడుతుండడంతో రైస్ మిల్ సిబ్బంది అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదం పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పద్మశాలిలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు ఈనెల 18 ఆదివారం రోజున నిర్వహించడం జరుగుతుందని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల బాలయ్య తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల బాలయ్య మాట్లాడుతూ ఈనెల 18 ఆదివారం రోజున రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబంధించి ఎన్నికల చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో ఉదయం ఏడు గంటల నుండి మూడు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర సంఘంలో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.మరోవైపు జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికల నిర్వహించేందుకు నిర్వాహన కమిటీ బాధ్యతలు అప్పగించారు.నూతన సభ్యత్వాల స్వీకరణ అనంతరం ఎన్నికల తేదీని ప్రకటిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొండ ప్రతాప్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోనె ఎల్లప్ప,కోశాధికారి గడ్డం విట్టల్,ఉపాధ్యక్షులు జక్కని లక్ష్మీనారాయణ,నాగుల విష్ణు ప్రసాద్,గాజుల హరి,వెంగళ రవీందర్,వెంగళ కృష్ణహరి,రిక్కుమల్ల సంపత్,బాలకృష్ణ,మెరుగు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన క్రీడాకారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తల్లి తీగల మల్లక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబాన్ని సెంటినరీ కాలనీ కి చెందిన పలువురు వాలీబాల్ క్రీడాకారులు పరామర్శించారు. కీర్తిశేషులు తీగల మల్లక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డా.బొద్దుల.జగన్, పీవీరావు, సంగం రాజేందర్,డా. సుంక ప్రవీణ్, బుద్దుల రవి, బురుగు రాజు,బుడిగే. శ్రీధర్,చింతం కిరణ్,తన్నీరు ప్రదీప్, పాలేటి రవి, మట్ట కనికేష్ పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ హింసకాండకు వ్యతిరేకంగా 'బంద్' విజయవంతం

### -హిందువులపై దాడి చేస్తే సహించం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల హిందూ సమాజం ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో జరుగుతున్న హింసాకాండ ఆపాలని శుక్రవారం స్వచ్ఛంద బంద్ ను సెంటినరీ కాలనీలో పాటించారు. వ్యాపార, వాణిజ్య, బ్యాంకులు, పెట్రోల్ బంక్ లు, బ్రాండ్ షాపులు స్వచ్ఛందంగా బంద్ చేశారు. హిందూ సమాజ నాయకులు మాట్లాడుతూ మనుషులు మానవత్వం మరిచి,మనుషులనే చంపుతున్నారని ఆరోపించారు. అతి క్రూర జంతువులు కూడా వారి జాతిని కాపాడుకుంటున్నాయని, మనిషి మాత్రం తోటి మనిషిని చంపుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో హిందువులు ముస్లింలు, క్రైస్తవులు విభిన్న కులాలకు చెందిన వారు ఉన్నారని,కానీ అందరూ సాటి మనిషిని ప్రేమించడం సహాయం చేయడమే భారతదేశ ప్రజలు కు తెలుసునన్నారు. కానీ కొన్ని ఉగ్రవాద సంస్థలు ఒక వర్గానికి హిందువుల పైన విషం చెందెలాగా ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రపంచ దేశాలలో భారత దేశ ప్రజలు హిందూ సమాజం మానవత్వంతో సాటి మానవునికి సాయం చేయాలనే ఉద్దేశం ప్రతి భారతీయునికి ఉంటుందని అన్నారు. కానీ బంగ్లాదేశ్ లో కావాలని ఒక వర్గం వారు హిందువులను చంపడమే ధ్యేయంగా ఉన్నారని, హిందువుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ బంధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలం బీజేపీ అధ్యక్షుడు మొలుమూరు శ్రీనివాస్, సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, కందుల రమేష్, కందుల మహేష్, రాజబాబు, మహేష్, సందీప్,రంజిత్,ఎండి.జాని, క్రాంతి పాల్గొన్నారు.

# కేటీఆర్ మహిళలకు వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలి

**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు**

**సూర్య, ఇల్లందకుంట**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం మహిళలపై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడు చులు పౌరుషానికి నిదర్శనమైనటువంటి మాతృమూర్తులని, అలాంటి మన ఆడపడుచులను బ్రేక్ డాన్సులు రికార్డింగ్ డాన్సులు చేసుకోండి అని అనడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. ప్రభుత్వం మహిళల ప్రయోజనం కోసం మహాలక్ష్మి స్కీం లో భాగంగా ఫ్రీ బస్సులలో ఉచిత ప్రయాణ ఉపాయాన్ని కలిగిస్తే ఆ బస్సులలో బ్రేక్ డాన్సులు రికార్డ్ డాన్స్ చేసుకోండి అనడం ఆయన విజ్ఞతకే వది లేస్తున్నా మన్నారు. తెలంగాణలోని ఆడపడుచులు అందరూ దీనికి నిరసనగా బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను నాయకులను కేటీఆర్ని ఎక్కడికి అక్కడ



అడ్డుకుంటామని హెచ్చరించారు. విదేశాలకు వెళ్లి బ్రేక్ డాన్సులు రికార్డింగ్స్ చేసిన ఘనత కేటీఆర్ది అని, కేటీఆర్ ట్విట్టర్ పిట్ట ట్విట్టర్లో క్షమాపణలు చెప్పడం కాదు బహిరంగంగా మహిళలకు క్షమాపణ చెప్పాలని ఈ సంద ర్భంగా డిమాండ్ చేశారు. అలా చెప్పకపోతే తెలంగాణ మహిళలు కేటీఆర్ కు బిఆర్ఎస్ పార్టీకీ తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అలాగే ఆగస్టు 15 తారీకు లోపల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని గతంలో హరీష్ రావు సవాల్ చేసిన నేపథ్యంలో దమ్ముంటే వెంటనే రాజీనామా చేయాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన మాట చెప్పినట్టుగా మాట తప్పకుండా ఇచ్చిన హామీని నెరవేర్చారన్నారు. 2004 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీ అలాగే 2009లో దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ 2024లో తెలంగాణలో 2 లక్షల రూపాయలు రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో రుణమాఫీ చేసినటువంటి పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, రైతుల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, మాటిస్తే చేసి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గొడిశాల పరమేష్, భోగం సాయి, మోహన్రెడ్డి పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య రుద్రంగి**




సీఎం సహాయనిధి నుండి మంజూరైన 11 చెక్కులను మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, బీఆర్ఎస్ నాయ కులతో కలిసి శుక్రవారం బీఆర్ఎస్ మండలశాఖ అధ్య క్షుడు దేగావత్ తిరుపతి లబ్ధి దారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహా యనిధి నిరుపేదల పాలిట వరమన్నారు. సీఎం సహాయనిధి పథకం నిరు పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరువతో ఈ సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరైయ్యాయని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, నాయకులు నాయిని రాజేశం, లక్కకుల రమేష్, రాందాస్, సుంధరా నాయక్, భూమానాయక్లతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతిభ ప్రశంస పురస్కారం అందుకున్న గంగాధర్

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రానికి చెందిన సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు,కరీంనగర్ జిల్లా ఇంటలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న అమరగాని గంగాధర్ ఉత్తమ ప్రతిభ ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం వాలీబాల్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.గురువారం కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ డిపార్ట్మెంట్ విభాగంలో జిల్లా స్థాయిలో అంకిత భావంతో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు గంగాధర్ సేవలను ప్రభుత్వం గుర్తించి ప్రతిభా ప్రశంసా పత్రంతో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుగ్గిళ్ళ శ్రీధర్ బాబు సత్కరించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,కమిషనర్ ఆఫ్ పోలీస్ అభిషేక్ మహంతి సమక్షంలో రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం పట్ల ఆనందంగా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు భూసారపు రవీందర్, క్రీడాకారులు ఆవుల రాజు,కొమ్మ సతీష్,మారం ఐలయ్య,కోడూరి రాజశేఖర్, కూసి రాకేష్,తడగొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జలమయమైన సిరిసిల్ల లోతట్టు ప్రాంతాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మోస్తారు వర్షం కురిసింది.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సిరిసిల్ల పట్టణంలో భారీ వర్షం కురిసింది.ఎడతెరిపి లేకుండా గంటల తరబడి వర్షం పడడంతో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి.ఓల్డ్ బస్టాండ్, అశోక్ నగర్,అనంత నగర్,వాసవి నగర్ శాంతినగర్ ప్రాంతాల్లో నీరు నిలిచి వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**సూర్య తంగళ్లపల్లి**



రామన్నపల్లె గ్రామానికి చెందిన గాదం లింగవ్వకు రూ.60000 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి ,గ్రామ శాఖ అధ్యక్షులు ఆత్మకూరు నాగరాజు,మందాటి రమేష్,గుండెవేని మహేష్,నక్క అనిల్,నాగండ్ల స్వామి,మందాటి దేవయ్య,తక్కల వేగం,పన్యాల బాపురెడ్డి,జూపల్లి నర్సయ్య, ఆత్మకూరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-డీపీఓ వీర భూచ్చయ్య**

**సూర్య రుద్రంగి**



వర్షాకాలంలో విషజ్వరాలు ప్రబల కుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీపీఓ వీర భూచ్చయ్య అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజనతండా గ్రామాల్లో డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ క్లోరినేషన్ పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిపిఓ బుచ్చయ్య మాట్లాడుతూ నీటిని కుండీల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉంచకూడదన్నారు. ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచితే దోమలు పెరిగే అవకాశం ఉంటుందని, ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన ప్రాంతాల్లో సిబ్బందితో బ్లీచింగ్ స్ప్రే చేయించారు. దోమలతో మలేరియా, డెంగ్యూ, చికెన్గున్యా లాంటి జ్వరాలు వస్తాయని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాటరాజ్, ఎంపీఓ సుధకార్ తో పాటు పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థానంలో చండీ మహాయాగం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ శివ భక్త మార్కం డేయ స్వామి దేవస్థానంలో చండీ మహాయాగం ఘనంగా ప్రారంభమైంది. చండీ మాతను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ ప్రాంగణంలో ప్రతి ష్టించారు. సిరిసిల్ల పట్టణ శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో లోక కళ్యాణార్థం శుక్రవారం నుండి చండీ మహాయాగం నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి చండీమాతను ఊరేగింపుగా దేవాలయానికి తీసుకువచ్చి ప్రతిష్టించారు.గోమాత పూజా కార్యక్రమం నిర్వహించి త్యాగశాల ప్రవేశ పూజలు చేపట్టారు.వేదమూర్తులైన పద్మోత్తముల సమక్షంలో కార్యక్రమాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి.నేడు ఉదయం చండీ మహాయాగం జరగ నుంది.ఈ పూజా కార్యక్రమం లో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి మండల సత్యం దంపతులు, మున్సి పల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## రైతులకు సేంద్రియ ఎరువులను విక్రయించిన కార్యదర్శి

**సూర్య బోయినపల్లి**




బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తయారుచేసిన సేంద్రియ ఎరువుల 30 కేజీల బస్తాలను రైతులకు విక్రయించిన కార్యదర్శి మల్లేష్ .అనంతరం ఆయన మాట్లాడుతూ సేంద్రియ ఎరువులలో ఎలాంటి రసాయనాలు ఉండవని మొక్కలకు మంచి బలాన్ని ఇస్తుందని అన్నారు. గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సేకరించిన చెత్త నుంచి సేంద్రియ ఎరువులు తయారు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాసరెడ్డి, రైతులు ఆమిదాల లక్ష్మారెడ్డి, గోగురి చంద్రరెడ్డి, గోగురి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

## మహిళలపై అనుచిత వాక్యాలు చేయడం సరికాదు

**-కాముని వనిత**

**సూర్య సిరిసిల్ల టౌన్**




మహిళలపై మాజీ మంత్రి కేటీఆర్ అనుచిత వాక్యం చేయడం సరికాదని ,తన ఇంట్లో కూడా మహిళలు ఉన్న విషయం మర్చిపోవద్దని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాముని వనిత అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వనిత మాట్లాడుతూ నిన్నటి రోజు మాజీ మంత్రి కేటీఆర్ మహిళలపై అనుచితంగా మాట్లాడడం తెలంగాణ ఆడపడుచులను కించపరిచే విధంగా ఉందన్నారు.ఆర్టిసి బస్సులో మహిళలు డాన్సులు చేస్తున్నారని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సిగ్గుచేటు అన్నారు.ఇప్పటికైనా కేటీఆర్ తెలంగాణ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాముడు వనిత,వెలుముల స్వరూపలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మడుపు శ్రీదేవి,కోడం అరుణ,కోడం సుధా తదితరులు పాల్గొన్నారు.

## కోనరావుపేటలో దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య కోనరావుపేట(02)**



మాజీ మంత్రి కేటీఆర్ మహిళలకు క్షమాపణలు చెప్పాలని, ఆయన మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ వెంటనే భేషరతుగా మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లు పాలనలో ఉండి మహిళల గురించి ఆలోచించలేని మీరు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. మళ్లీ ఇలాంటివి పునరావృతం అయితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్,ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దేవరకొండ చారి,నాయకులు పల్లె రవీందర్ రెడ్డి,వెంగలి వెంకటేశ్వర్లు, ఆసరిఅంజయ్య,ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ ,లింబయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సూరమ్మ జాతర

సూర్య రుద్రంగి



మండలం కేంద్రంలో అన్ని కుల సంఘాల ప్రజలు శుక్రవారం సూరమ్మ దేవతకు భక్తి శ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. రుద్రంగి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలోని బుగ్గవద్ద గల సూరమ్మ ఆలయానికి కుల సంఘాల ప్రజలు వెళ్ళి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. సూరమ్మ పండగ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఏట శ్రావణమాసంలో గ్రామంలోని అన్ని కుల సంఘాలు కలిసి ఈ సూరమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం ఆనవైతిగా వస్తుందన్నారు. భక్తి శ్రద్ధలతో శ్రావణమాసంలో సూరమ్మకు నైవేద్యం సమర్పి ంచడం జరుగుతుందని తెలిపారు. సూరమ్మకు సమర్పించిన నైవేద్యంను గ్రామ శివారు ప్రాంతంలో గ్రామ ప్రజలకు వనభోజనాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, సూరమ్మ నిర్వహణ కమిటీ సభ్యులు గడ్డం స్వామి, చెలుకల తిరుపతి, బద్దం రవి, బొల్లి దేవేందర్, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహార్, మాడిశెట్టి అభిలాష్, పూదరి మహిపాల్, పోగుల మహేష్, గండి నారాయణ, పల్లి గంగాధర్, ఎర్రం రాజలింగం తోపాటు కుల సంఘ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునికి సన్మానం

సూర్య, హుజురాబాద్



ఆర్యవైశ్య మహాసభ జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కన్న కృష్ణ, కోశాధికారి పడకంటి శ్రీనివాస్ లను శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన అధ్యక్షుని హయాంలో జిల్లాలో ఆర్యవైశ్యులు మంచి అభివృద్ధి పథంలో నడవాలని, జిల్లా కమిటీలో హుజురాబాద్ కు స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు హరిశంకర్, వైశ్య నాయకులు గందె శ్రీనివాస్, చింతకింది శ్రీనివాస్, సుద్దాల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలి

### - కర్ణకంటి మంజులా రెడ్డి

సూర్య, చిగురుమామిడి



ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంపై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి అన్నారు. శుక్రవారం చిగురు మామిడి మండలం సుందరగిరి లో ఏర్పాటు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మహిళలను కించపరిచేలా మాట్లాడిన కేటీఆర్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని బహిరంగంగా క్షమాపణ కోరాలని చేశారు.బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్ లు,రికార్డింగ్ డ్యాన్సులు చేసుకోవచ్చు అని కేటీఆర్ సంస్కారహీనుడిగా మాట్లాడుతున్నారని అన్నారు.మహిళలపై గౌరవం లేకుండా మాట్లాడుతున్న కేటీఆర్ పై మహిళా కమిషన్ చర్యలు తీసుకోవాలని అన్నారు.

## బోయినపల్లి కల్వర్టు వద్ద రాకపోకలు నిలిపివేత

సూర్య, బోయినపల్లి



బోయినపల్లి మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పంట పొలాల్లో నీరు నిలిచింది. బోయినపల్లి నుండి వేములవాడ వైపు వెళ్లే కల్వర్టు పై నుండి నిరు వెళ్లడంతో రాకపోకలు నిలిపివేసిన ఎస్సై పృథ్వీధర్ గౌడ్. బోయినపల్లి నుండి కోదురుపాక మధ్యలో ఉన్న కల్వర్టు ఉధృతంగా ప్రవహిస్తుంది. భారీ వర్షానికి బయటకు రావద్దని ప్రజలకు సూచించారు.



## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

సూర్య, తంగళ్లపల్లి

ఓబులాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోచంపల్లి రమేష్ ఆధ్వర్యంలో,రైతులకు రెండు లక్షల రుణమాఫీ సందర్భంగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పొన్నాల పరశురాములు,కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త అల్వాల లక్ష్మణ్,కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కొత్త రవి,నేరెళ్ల ఆంజనేయులు,కందుకూరి మల్లేశం,కోలా బుచ్చులయ్య,వెంకటేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా అంగన్ వాడి భవనం

### - నర్మాలలో అసంపూర్తిగా మిగిలిపోయిన అంగన్ వాడి కేంద్రం

సూర్య, గంభీరావుపేట



గంభీరావుపేట మండలంలోని నర్మాల గ్రామంలోని మానేరు క్యాంపు అంగన్ వాడి భవనం నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో అంగన్ వాడి సెంటర్ డబల్ బెడ్ రూమ్ వద్ద అద్దె భవనంలో కొనసాగుతోంది.నర్మాల గ్రామంలో మూడు అంగన్ వాడి కేంద్రాలు ఉండగా రెండు అంగన్ వాడి కేంద్రాలకు పక్కా భవనాలు ఉన్నాయి. ఒకటి మానేరు క్యాంపు లో భవనం లేకపోవడంతో గత ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రానికి నిధులు మంజూరు చేసింది. కానీ ఆ నిర్మాణం నత్తనడక నడవడంతో అంగన్ వాడి సెంటర్ అద్దె భవనంలో కొనసాగుతోంది. భవనం పూర్తి చేయాలని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న అంగన్ వాడి భవనాన్ని పూర్తిచేసి కేంద్రాన్ని పక్క భవనంలోకి మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## హుజురాబాద్ బంద్ విజయవంతం

సూర్య, హుజురాబాద్



బంగ్లాదేశ్ లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులు దుశ్చర్యలకు నిరసనగా హిందుత్వవాదులు శుక్రవారం ఇచ్చిన హుజురాబాద్ బంద్ విజయవంతం అయింది. హిందుత్వవాదుల పిలుపుమేరకు హుజురాబాద్ పట్టణంలోని వర్తక, వాణిజ్య, వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంకులు, బ్రాందీ షాపులు, విద్యాసంస్థలు అన్ని బందు పాటించాయి. బంద్ పిలుపు మేరకు విద్యాసంస్థలు ముందస్తుగానే పాఠశాలలకు సెలవు ప్రకటించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో మైనార్టీలుగా ఉన్న హిందువుల పై దాడులు చేస్తూ వారి ఇండ్లను లూటీలు చేస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. అనేక హిందూ దేవాలయాలను కొంతమంది కావాలనే ధ్వంసం చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. అక్కడి హిందువులకు రక్షణ కల్పించే బాధ్యత అక్కడి ప్రభుత్వం తీసుకోవాలని, ఆ దేశంలో జరుగుతున్న దుశ్చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందుత్వవాదులు జి. రాజు, కే. శ్రీనివాస్, ఏ. వాసు, ప్రభాకర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ముందస్తుగా రాఖీ పండుగ వేడుకలు

సూర్య, హుజురాబాద్



ఈశ్వరీయ బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ లోని పలు కార్యాలయాలలో, ప్రముఖుల ఇండ్లలో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘ నాయకులు గందె శ్రీనివాస్ కు, కార్యాలయాలలో ఉద్యోగులకు రాఖీలు కట్టి రాఖీ పండుగ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, బ్రహ్మకుమారీలు కల్పన, శ్రీవాణి, కోటోజు జ్యోతి రాణి, రాజయ్య, శివరాత్రి ఈశ్వరయ్య, నిరంజన్, హుజురాబాద్ పోస్ట్ మాస్టర్ యు. మహేందర్, రాజు, వేణు, శ్రీనివాస్, సందీప్, గౌరవ్, అనిల్, తిరుపతి నాయక్, హరీష్, సతీష్, స్వామి, రాజేష్, అపూర్వ, రాము, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగం యూత్ అసోసియేషన్ కార్యవర్గం

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ బేడ బుడగ జంగం యూత్ అసోసియేషన్ అధ్యక్షులుగా మోతే మోహన్, ప్రధాన కార్యదర్శిగా తుర్పాటి భూపతి రాజు, గంధం మధు, ఉపాధ్యక్షులుగా పర్లం రాజు లు ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో చెన్నూరి గంగరాజు, కళ్యాణం శ్రీనివాస్, తుర్పాటి రాజు, గంధం శ్రీనివాస్, తూర్పాటి సమ్మయ్య, పురాణం శ్రీనివాస్, తూర్పాటి పృథ్విరాజ్, మోటం దేవరాజ్, తూర్పాటి భగవాన్, తూర్పాటి కృష్ణం రాజు, భూతం అంజన్న, పురాణం రాజు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనఖీ

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల గురించి, సీజనల్ వ్యాధుల పట్ల డాక్టర్లు తీసుకుంటున్న చర్యల గురించి, రోగులకు సరిపోయే మందుల స్టాక్ విషయంపై ఆర్ఎమ్ఒ డాక్టర్ సుధాకర్ రావును అడిగి తెలుసుకున్నారు. పలు వార్డులను ఆయన తిరిగి పరిశీలించారు. రోగులను అందుతున్న చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల కొరత గురించి అడిషనల్ కలెక్టర్కు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే కనకయ్య, మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు